2014 జూన్

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక క్రైస్తవ మాసపత్రిక

ప్రధాన సంపాదకులు :

రెవ.డా॥ కె. జోసఫ్

సర్క్యులేషన్ :

సామ్రాట్ కొడవటికంటి

## లోపలి పేజీల్లో...

సంపాదకీయం 02
ఎడిటర్

అపొస్తలుడు కొడవటికంటి 03

లియో టాల్‌స్టాయ్
ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ 06

క్రైస్తవులు భయపడతగునా
ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ 10

యేసయ్య పలుకులు 14
రెవ.డా.కె.జోసఫ్‌గారు

మొదటి క్రైస్తవ హతసాక్షులు 16
రెవ.డా.కె.జోసఫ్‌గారు

పరిశుద్ధత 20
శ్రీమతి మెర్సి ఇశ్రాయేలు, నెల్లూరు

అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ 22
శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు

**చందా వివరములు :**

సంవత్సర చందా రూ. 100/-

పోషక చందా రూ. 500/-

జీవిత చందా రూ. 1000/-

విడి ప్రతి రూ. 10/-

**మా చిరునామా :**

ఎడిటర్

పరిశుద్ధత

పోస్‌బాక్స్ నెం. 28

ఒంగోలు - 523001

ఫోన్ : 08592-231281

India Evangelistic & Relief Fellowship

| **EVANGELISM** | **RELIEF** |
|---|---|
| Church Planting | Orphanage |
| Evangelestic, Crusades | Child Development Centers |
| Pastor's Seminars | Education (U.C.L.I. Schools) |
| Youth Ministry | Widows & Leprosy Care |
| T.V.Ministry | Medical Assistance |
| Magazine Ministry | Help in Natural Calamity |
| Audio Ministry | Flood Relief |
| Jail & Prison Ministry | Mobile Medical Ministry |
| IERF International | Children Care Ministry |
| Hanna Women Ministries | |

**ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| టైటిల్ 4వ పేజీ | ..... | రూ. 3,000/- |
| టైటిల్ 3వ పేజీ | ..... | రూ. 2,000/- |
| లోపలి పేజీ | ..... | రూ. 1,000/- |

# సంపాదకీయం.....



ప్రభువునందు ప్రియ పరిశుద్ధ పాఠకులకు ప్రభువు నామములో శుభాభివందనములు. ప్రపంచ పరిస్థితులు ఎంతో భయానకముగా ఉన్న సంగతి మనకు తెలిసిందే. ప్రభువు చెప్పిన విధముగా సమస్తము జరుగుచున్నది. ఆయన చెప్పిన ప్రవచనములన్నీ జరుగుచున్నవి. మనుష్యులలో ప్రేమ చల్లారిపోతున్నది. అక్రమము విస్తరిస్తున్నది. అసలు అక్రమమే క్రమమైపోతున్నది. ప్రభువు మరియు అపొస్తలులు చెప్పిన విశ్వాసము యొక్క రూపురేఖలు మారిపోతున్నాయి. “మనుష్యకుమారుడు వచ్చినప్పుడు ఆయన భూమి మీద విశ్వాసము కనుగొనునా? (లూకా 18:8). ఈ మాట అక్షరాల నిజమౌతున్నది. ఇదివరకు విశ్వాసులు భూసంబంధమైన వాటిని విడిచి ప్రభువునే హత్తుకొని ప్రభువు కొరకు కుటుంబములను, ఆస్తులను, చివరికి ప్రాణమును సైతము అర్పించేవారు. 1940-50 సంవత్సరాలలో పెంతెకోస్తు మూవ్మెంట్ ఆంధ్రప్రదేశ్‌లో మొదలైనప్పుడు అప్పటి విశ్వాసులు ఆది సంఘములో క్రైస్తవులవలె తమ ఆస్తులను ప్రాణములను లెక్కచేయక ప్రభువును హత్తుకొని జీవిస్తుండేవారు. సంఘకాపరులు, సువార్తికులు విశ్వాసులకు మాదిరికరంగా జీవిస్తుండేవారు . అయితే ఒక్క పది సంవత్సరాలలోనే (1960-70) క్రైస్తవుల సంఖ్య రెండు నుండి 20 శాతం వరకు పెరిగిపోయింది. కాని నిజ క్రైస్తవులు ఒక్క శాతం కూడా ఉన్నారా? అన్నది అనుమానమే. ఇదివరకు ఏక మనసుతో ఉండే సంఘములు ఇప్పుడు భిన్నాభిప్రాయములు, కలహముతో నిండియున్నది. కోర్టులలో కొన్ని వ్యాజ్యములు కూడా ఉన్నది. సంఘకాపరులే దేవుని ఆత్మ కలిగి సంఘమును నడిపించవలసి వుంది. కాని ఇప్పటి కాలంలో పెద్దలు, స్టాండింగ్ కమిటీలు మొదలగు వాటిని ప్రవేశపెట్టి సంఘకాపరి మీద అధికారం చేస్తున్నారు. ఇది చాలా అక్రమము. అదేమంటే అపొస్తలులు సంఘములో పెద్దలను నియమించలేదా అని అంటారు. సంఘకాపరి లేనప్పుడు పెద్దలు సంఘమును చూడాలే కాని సంఘకాపరి మీద పెత్తనం చేయకూడదు. సంఘాలు వాటిని స్థాపించిన వారి తదనంతరము ఆస్తులు, పదవుల కోసం కులాల కుమ్ములాటలోను చెల్లాచెదరై దేవుని నామమునకు ఎంతో అపకీర్తి తెస్తున్నాయి. ఇక విశ్వాసులు, సంఘకాపరులు, సువార్తికులుగా చెప్పుకునేవారు ఆత్మల సంపాదన కొరకు కాక ఆర్థిక సంపాదన కొరకే జీవిస్తున్నట్టు కనబడుతున్నారు. ఇవన్నీ చూస్తుంటే ఎంతో దుఃఖం కలుగుతుంది. మాదిరికంగా జీవించాల్సిన నాయకులే దేవుని నామమునకు ఇళ్ళలోను, ఆఫీసుల్లోను, వీధివీధిలోను యేసు నామమునకు అవమానము తెచ్చే విధంగా జీవిస్తున్నారు. ఈ సమయంలో ప్రభువునందు రోషముగల తోటి క్రైస్తవులందరిని ఈ విషయమై గట్టిగా ప్రార్థింపవలెనని బతిమాలుకొనుచున్నాను. క్రైస్తవులు, క్రైస్తవ నాయకులు మన కొరకు తన మహిమను విడిచి ఈ లోకమునకు వచ్చి పాపాత్ములచేత హింసింపబడి సిలువ మరణము పొందిన క్రీస్తుకు మహిమ తెచ్చే విధంగా జీవించవలసినదిగా ప్రార్థనా పూర్వకరముగా బతిమాలుకొనుచున్నాను. దేవుడు మిమ్మును దీవించును గాక!

-ఎడిటర్

సీరియల్

# అపొస్తలుడు

4

**– కొడవటికంటి**

మహా హేరోదు ఈ పట్టణం కట్టించి అగస్టస్ సీజరు గౌరవార్థం 'సిసారి' అని పేరు పెట్టాడు. ఆయన హయాంలో పాలస్తీనా అంతట అనేక మందిరాలు కట్టించి చక్రవర్తి బంధువుల పేర్లు కూడా పెట్టాడు.

ఇక్కడ నుండి యెరూషలేము దాదాపు నూరు కిలోమీటర్లు. రథం ఒకటి బాడుగకు మాట్లాడుకోవాలి. అదృష్టం ఉంటే మంచిరథం దొరుకుతుంది. ఒక్కొక్కసారి ప్రయాణీకుల బండి కూడా దొరుకుతుంది. మళ్ళీ ఓడ రేవువైపు ప్రయాణం సాగిస్తుంది. తల ప్రక్కగా నడుస్తున్న సిరియా వ్యాపారి, 'కైసరియా' వస్తుంది కదా! అన్నాడు సిరియా భాషలో. సిరియనులు ఈ పట్టణాన్ని కైసరియా' అంటారు. సీజరును 'కైసరు' అంటారు.

సామాను తీసుకొని వెళ్ళడానికి బానిసలు వచ్చారు. వారి వెంబడి రేవులో దిగి లోనికి వచ్చిన తర్వాత కొద్దిగా ద్రాక్షారసం తీసుకొని బయటకు వచ్చాడు. అనేకమయిన గుర్రపు బగ్గీలు ఉన్నాయి. ఎక్కువ భాగం సిరియనులే ఈ వృత్తిలో ఉన్నారు. యెరూషలేము వైపుకు చీకటిలో ప్రయాణం చేయటం అంత మంచిదికాదు. అందువలన ఈ రాత్రి ఏదైనా సత్రంలో గడపాలి అని అనుకొన్నాడు. తన సామాను మోస్తున్న కూలికి ఆ సంగతి చెప్పాడు.

ఖరీదయిన మంచి బస వద్దకు తీసుకొని వెళ్ళ మన్నాడు. ఆ మాట విని అతని ముఖం చాటంత అయింది. బస యజమాని అతనికి మామూలు ఇస్తాడు కదా అనుకొన్నాడు.

ఎక్కువ దూరం నడవకుండానే ఒక వీధి నిండీ ఇటువంటి గృహాలే – అన్నీ మిద్దెలు. రెండంతస్తుల మిద్దెలోనికి వెళ్ళాడు. పై అంతస్తులో సామాను చేర్చి, కూలి తీసుకొని, బహు సంతోషంగా బయటకు వెళ్ళిపోయాడు బానిస కూలి.

ప్రయాణంలో సిసారియాలో బస చెయ్యవలసి వచ్చినందుకు సంతోషించాడు సౌలు. ఇది ఇప్పుడు పాలస్తీనాలో ఒక పట్టణంకాదు. రోమా పట్టణంలో ఒక చిన్న వీధిలా అలంకరించబడింది. కిటికీకి దగ్గరగా ఆసనం లాక్కుని కూర్చున్నాడు. పదిరోజుల ఓడ ప్రయాణం తర్వాత ఇప్పుడు గదిలో కూర్చున్నా, ఇంకా ఆ ఓడలోని డోలాయమాన భావన వదలలేదు. క్రింద బాటమీద రోమీయుల రథాలు, సైనికులు, నడచి వెళ్ళేవారు. గుర్రాలమీద వెళ్ళేవారు, వ్యాపారస్తులు, బానిసలు – ఒకే మానవుడు ఎన్ని రూపాలలో కనిపిస్తున్నాడో ...... అనుకున్నాడు.

మహా హేరోదు లేనిదే సిసారియా లేదు. హేరోదు జరిగించిన దుర్మార్గ క్రియలు నిలచినట్లే – పాలస్తీనా దేశం అంతా అతని శిల్ప కళా వైభవంతో నిండిపోయింది. అతని తర్వాత అతని కుమారులలో ఎవ్వరు అటువంటి వారు లేరు. మహా హేరోదుకు రాజ్య కాంక్ష. అతని ముగ్గురు కుమారులను అతనే హత్య చేయించాడు. యూదుల ప్రేమ చూరగొనటానికి 'హెూస్మానియా' వంశం లోని 'మరియమ్నే' ను వివాహం చేసుకొని ఆమెను కూడా చంపించాడు. అయితే అన్ని హత్యలు చాలవన్నట్లు ఇప్పటికి ముప్పై ఎనిమిది సంవత్సరాల క్రితం బెత్లెహేము, దాని చుట్టు ప్రక్కల గ్రామాలలో రెండు సంవత్సరములు మించని వయస్సుగల మగపిల్లల నందరిని చంపించాడట! ఇవన్నీ తలచుకొంటే దేవుడు ఈ లోకములో ఇటువంటి సంగతులు ఎందుకు సంభవించనిస్తున్నాడో అర్థం కాలేదు.

ఇన్ని దుర్మార్గులు చేసిన హేరోదు ద్వారానే – సొలోమోను కట్టించినంత వైభవంగా – అటువంటి దేవాలయమును కట్టించాడేమిటి? ఇప్పటికి ఏభై తొమ్మిది సంవత్సరములు. అది కడుతూనే ఉన్నారు. దాదాపు ముప్పై ఐదు ఏండ్లు క్రితం హేరోదు చనిపోయినా, దానిని శృంగారమయిన పెద్ద రాళ్ళతో కడుతూనే ఉన్నారు.

సిసారియా పట్టణాన్ని రాత్రికి, పగలును తేడా లేనంతగా దీపాలతో అలంకరించారు. ఆ రాత్రి సౌలు ఎంతోసేపు ఈ విషయాలన్నీ ఆలోచిస్తూనే నిద్రపోయాడు.

ఉదయం తెలతెలవారుతూ ఉండగానే సిసారియా మేల్కొన్నది. కట్టడాలలోను, కట్టడలలోను రోమా పట్టణంతో సరితూగ గలనన్న కోరికతో హేరోదు ఈ మనుష్యుల

జీవితాలలో మార్పుతెచ్చాడేమో! అనుకొంటూ పడకమీద నుండి లేచి, పై అంగీ ధరించి కిటికీ వద్దకు వచ్చి, బయటకు చూశాడు. సాయంకాలం రోజు ముగింపులో పట్టణం ఎంత సందడిగా ఉందో – రోజు ప్రారంభం మొదటిజాములోనూ అంతే సందడిగా ఉంది.

రోమాపట్టణం వ్యాపార వీధులన్నీ ఉదయం ఆరుగంటలకే ప్రారంభమౌతాయని తన తండ్రి చెప్పాడు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఉదయం ఎనిమిది గంటలకే ప్రారంభం. సాయంకాలం రెండు గంటల నుండి విశ్రాంతి. అందువలన సాయంకాలం రోమా పట్టణం విహార కేంద్రంగా మారిపోతుందట. సిసారియా పట్టణం కూడా అంతే కాబోలు అనుకొన్నాడు.

స్నానం ముగించుకొన్న తర్వాత పనివానిని పిలచి అల్పాహారము తన గదిలోకి తీసుకొనిరమ్మన్నాడు. తన గదిని శుభ్రం చెయ్యడానికి వచ్చిన బానిసను "ఈ రోజు ఏమైనా పండుగా ఉందా?" అని అడిగాడు సౌలు.

"అధిపతి గారి పుట్టిన రోజు" చెప్పాడు బానిస.

"పిలాతు గారేనా?" అన్నాడు సౌలు.

ఔనని తలూపాడు బానిస.

పిలాతు గురించి చాలా సంగతులు విన్నాడు కాని, తను ఎన్నడూ చూడలేదు. పిలాతు నివాసం ఈ పట్టణంలోని హేరోదు మందిరంలోనే. యూదుల పండుగల సమయాలలో యెరూషలేము భద్రతకై ఆ రోజులలో యెరూషలేములో ఉన్నప్పుడు సాధారణంగా న్యాయస్థానంలో తీర్పులు చెబుతుంటారు. ఈ న్యాయస్థానం 'ప్రేతోర్యము' అనబడే భవనము. ఇదికూడా హేరోదుగారి పాత భవనమే! యెరూషలేముకు దక్షిణంగా యొప్పే ద్వారానికి ఎదురుగా ఉంటుంది.

సొలోమోను మహారాజు, దేవాలయాన్ని కట్టించినపుడు దానిని కాపాడటానికి ఒక దుర్గాన్ని కట్టించాడు. దేవాలయానికి ఉత్తరాన ఉన్న ఈ దుర్గాన్ని 'బిరియ' లేదా స్థూపగృహము అని పిలిచేవారు. యూదులు బబులోను చెరనుండి తిరిగి వచ్చిన తర్వాత దీనిని పునరుద్ధరించారు. 'హనాయీలు గోపురము' అని పేరు పెట్టారు. దీనిని హెూస్మోనియా రాజులు తిరిగి బాగుచేయించారు. మెకబీ, సుమియోను, హెర్మానస్, యెహాను అనబడే మెకబీయుల రాజులు దీనిని నివాసముగా ఉపయోగించారు.

ఈ భవనాన్నే మహాహేరోదు రెండింతలుగా చేసి, రాజ మందిరంగా శృంగారించి తనే వాడుకొనేవాడు. దానిపైగా రెండు వందల అడుగుల గోపురం కట్టించి అగస్టస్ సీజరు (కైసరు ఔగుస్తు) యొక్క మరిది 'మార్కు ఏంటనీ' పేరు పెట్టాడు.

ఇపుడు పిలాతు యెరూషలేము వచ్చినపుడు తన నివాసంగా ఈ మందిరం లోపలిభాగాన్ని, వెలుపలి భాగాన్ని న్యాయస్థానంగా ఉపయోగిస్తుండేవాడు. పిలాతుగారు యెరూషలేములో ఈ మందిరంలో ఉండేటప్పుడు, ఆయన రక్షణదళం ఆరువందల మంది సైనికులు ఆ భవంతిని ఆనుకొని ఉన్న ఇండ్లలో నివసిస్తారు. ఈ భవనం లోపలి నుండి దేవాలయంలోకి రెండు వరుసలమెట్లు ఉన్నాయి. వీటిద్వారా సైనికులు అత్యవసరమైన సమయంలో దేవాలయంలోకి ప్రవేశించగల్గుతారు.

'ప్రేతోర్యము'కు ప్రధాన ద్వారం డెబ్భై అడుగుల వెడల్పుతో మూడు వలయాకారాలతో ఉంటుంది. మధ్యలో ముఖప్రవేశము.

పొంతి పిలాతు పాలస్తీనాకి అయిదవ గవర్నరుగా వచ్చినవాడు. నాలుగవ అర్కెలా తర్వాత పాలస్తీనా వచ్చినవాడు.

రోమా పట్టణంలోని 'పొంతి' అనే వంశస్థుడైన ఇతను, రోమా సైన్యంలోని పదాతి దళములో నుండి వచ్చినవాడు. తిబెరీయుడైన సౌజన్య అనే అతని ద్వారా గవర్నరుగా నియమితుడైనాడు.

పొంతి పిలాతును ఎరిగిన వారందరు – అతడు బహుకఠినుడు, గర్విష్ఠి, ముంగోపి అని వర్ణిస్తుంటాడు. అతని పరిపాలన కూడా అంతా అవినీతి, అన్యాయము, దోపిడితో నిండియుండేది. బీదలు బహుగా బాధింపబడేవారు. ఎంతోమంది నేరస్తులు తీర్పు లేకుండానే శిక్షించబడేవారు.

పిలాతు పరిపాలన ప్రారంభించగానే యూదులకు కవ్వింపు చర్యగా రోమీయుల యొక్క దేవతల విగ్రహాలను దేవాలయం ప్రక్కనే ఉండే భవంతిలో ప్రతిష్ఠించాడు. దానిని వ్యతిరేకిస్తూ యూదులు సిసారియా పట్టణంలోని పొంతి

పిలాతు దగ్గరికి వస్తే అయిదు రోజులు వారికి దర్శన మివ్వలేదు. యూదులు – చచ్చిపోవటానికి సిద్ధమే కానీ, అన్యుల విగ్రహాలను దేవాలయం పక్కన ఉంచడానికి నిరాకరించారు.

మరలా ఎక్కువకాలం గడవక ముందే చక్రవర్తి యొక్క విగ్రహాన్ని అక్కడనే పెట్టించాలనుకొన్నాడు. ఈ సారి యూదులు నేరుగా రోమా పట్టణం వెళ్ళి చక్రవర్తి స్వయంగా మొరపెట్టుకొన్నారు. అప్పుడు చక్రవర్తి పిలాతును మందలించి మళ్ళీ అటువంటివి జరుగకుండా చేసాడు. ఈ విధంగా చక్రవర్తిచే మందలింపబడినప్పటికి కొద్ది రోజులలోనే యెరూషలేము దేవాలయాన్ని దోచుకొని ఆ డబ్బుతో సిలోయమనే కోనేటి నీళ్ళను హెబ్రోనుకు తరలించటం మొదలుపెట్టాడు. అందుకు అడ్డుగా నిలచిన గుంపులను నరికి వెయ్యమన్నాడు.

ఇప్పటికి మూడు సంవత్సరాల క్రితం కొందరు గలలీయులు తిరుగుబాటుకు అయుత్తమౌతున్నట్లు వచ్చిన వార్తలు విని వారు యెరూషలేము దేవాలయానికి వచ్చి అక్కడ బలి అర్పిస్తున్నప్పుడు సైనికులను పంపి ఆ గలలీయులను అక్కడ ఆ బలిపీఠము వద్దనే, విచారణ జరుపకుండా చంపించాడు.

ఇంత క్రూరులైన అధికారులను తన ప్రజలైన యూదుల మీద అధికారులుగా దేవుడు ఎందుకు నియమించాడా..? అంటూ ఆలోచిస్తున్నాడు సౌలు.

సిసారియాలో సముద్రం ఒడ్డున ఉన్న విశ్రాంతి గృహంలో తను కూర్చొని ఉన్నా, తన జాతిని గురించిన దేవుని సంకల్పం ఆలోచించేకొద్దీ ఒళ్ళంతా వేడెక్కినట్లుగా ఉంది. తనకు పరిచర్య చేసే బానిసను "పిలాతు నివసించే భవనం ఇక్కడికి ఎంత దూరం?" అని అడిగాడు సౌలు.

"పై అంతస్తు నుండి చూస్తే కనబడుతుంది" అన్నాడు బానిస.

సౌలు మరో అంతస్తు పై భాగానికి ఎక్కి వెళ్ళి చూశాడు. పిలాతు నివసించే భవనం దక్షిణంగా ఉంది. దానికి కుడి ప్రక్కన అనేకమైన ఇండ్లు వరుసలుగా ఉన్నాయి. అవి సహస్రాధిపతులకు, శతాధిపతులకు నిర్మించిన భవనాలు.

ఆరు గుర్రాలు కట్టిన రథం వేగంగా కదులుతోంది. రథంలో ఎదురెదురుగా మెత్తని ఎరుపు సోఫాల మీద ఎనిమిది మంది కూర్చొని ఉన్నారు. ఇదే సామాన్యమైన రథమైతే పన్నెండుగురు కూర్చొనేవారు. సిసారియా నుండి యెరూషలేము వెళ్ళే దారి – నాలుగు రథములు ఒక్కసారి వెళ్ళే వెడల్పు ఉంటుంది. అందువల్ల గంటకు పదిమైళ్ళు తేలికగా ప్రయాణం చెయ్యవచ్చు. కాని అక్కడక్కడ ఆగటం వల్ల ప్రయాణం ఏడు లేదా ఎనిమిది గంటలు పడుతుంది. యెరూషలేము సమీపిస్తుందనగా ఇంకా పదిమైళ్ళు ఉందగానే అంతా ఎక్కుడు. యెరూషలేము అంటే – మోరియా కొండల సమూహమే కదా!

ఇప్పటికి ఇరవై ఐదు సంవత్సరాల క్రితం యెరూషలేముకు మొట్టమొదటి సారిగా వచ్చాడు. తను పుట్టి పెరిగిన ఆ మహాపట్టణమైన తార్సులో జీవించినవారికి, ఆ జీవితం అలవాటుపడిన వారికి యెరూషలేములో జీవించటం ఒక నరకమే! అయితే తను అలా కాదు. తన తల్లిదండ్రుల ఏకైక కోరిక తను "రబ్బీ" అవటం. చిన్నతనం నుండి తనని అలాగే పెంచారు. తనకున్న ఆస్థి, సంపద ఏదీకూడా తన అనుభవానికి అడ్డు పెట్టలేదు. ఇంట్లో తన ఇద్దరు అక్కలు కూడా తన సంతోషమే, వారి సంతోషంగా భావించారు.

ఇద్దరు ఆడపిల్లల తరువాత తను పుట్టినందువల్ల తన తల్లిదండ్రులే కాదు, బంధువులు, బానిసలు కూడా గారాబం చేశారు. ఎంత గారాబం చేసినా – దేవుని విషయంలో కొంచెం కూడా దారి తప్పకుండా గమనించారు. కనీసం రోజులో ఒక్క సారైనా – రబ్బీవైన నువ్వు వారితో సహవాసం చేస్తావా? రబ్బీవి కావాల్సిన నువ్వు ఆ భోజనం చేస్తావా? రబ్బీవి కాబోతున్నావు ఇటువంటి దుస్తులు ధరించకూడదు అంటూ, ఈ విధంగా చిన్నతనం నుంచే తనను 'రబ్బీ' ని చేసారు. తను పుట్టింది మొదలు యెరూషలేములో గమలియేలు గారివద్ద శిష్యునిగా చేరేంత వరకు ప్రాథమిక పాఠశాల సునగోగు – సమాజమందిరంలోనే అక్షరాభ్యాసం జరిగింది. తన అక్కలకు చదువు అవసరంలేదు. తన తమ్ముడు చదువుకోలేక పోయినా లెక్క చెయ్యరు.

**(సశేషం)**

సీరియల్

# వెట్టివాడు - ఇవాన్ 4
## (లియో టాల్‌స్టాయ్)

**గత సంచిక తరువాయి....**

మూడవ సైతాను "నాపని అలా జరగలేదు. నేను ఇవాన్ దగ్గరకు వెళ్ళి, అతను త్రాగే నీళ్ళలో చేరి అతని కడుపులో నొప్పి కలగటం ప్రారంభించాను. అతను కొంచెంసేపు బాధపడి మరలా పొలం దున్నడానికి వెళ్ళాడు. నేను పొలంలో చేరి, నేలను సిమెంటులాగ గట్టిగా చేశాను. అతని నాగలి విరిగిపోయింది. అయినా అతను ఇంకొక నాగలి కట్టి దున్నుతున్నాడు. నేను నేలను ఇంకా గట్టిగా చేస్తుంటే ఆ నాగలి నా వ్రేళ్ళను గాయపరచింది. అతను తన పని విడువలేదు. కనుక మీరిద్దరు నాకు సహాయము చేయుటకు ఇవాన్ దగ్గరకు రండి" అని పిలిచింది.

మరునాడు ఆ కడుపు నొప్పితోనే ఇవాన్ పొలం దున్నడం ప్రారంభించాడు. చాలా కష్టపడుతున్నాడు. చిన్న సైతాన్ ఓ చెట్టు వేరులాగ మారి నాగలిని పట్టింది. ఇవాన్ ఆశ్చర్యపోతూ ఆ వేరును బయటకులాగి, దాన్నే నరకబోయాడు. అప్పుడు ఆ సైతాన్ "నన్ను చంపవద్దు. నీకు సహాయం చేస్తాను" అని ఏడ్చింది.

"నా కడుపులో నొప్పి పోయేటట్లు చెయ్యి" అన్నాడు. ఆ సైతాను కొన్ని మూలికలను ఇచ్చింది. ఇవాన్ వాటిలో ఒకటి మ్రింగగానే ఆ కడుపునొప్పి పోయింది. మిగిలిన మూలికలను జేబులో వేసుకొని 'ఇక వెళ్ళు దేవుడి మీద ఆన – ఇక రావద్దు' అన్నాడు. దేవుడు అనేమాట వినగానే పెద్దగా మెరిసి, నేలలోకి వెళ్ళిపోయింది. అక్కడ ఒక రంధ్రం ఏర్పడింది. ఇవాన్ పని ముగించుకొని సంతోషంగా ఇంటికి వెళ్ళాడు. ఇవాన్ ఇంటికి వచ్చేటప్పటికి అతని పెద్దన్న, వదిన విచారంగా కూర్చుని ఉన్నారు. పెద్దన్న జరిగిన సంగతంతా చెప్పి "మాకు సహాయము చెయ్యి, నేనేదైనా బ్రతుకుదెరువు చూసుకొనేవరకు" అన్నాడు.

"సరే అలానే ఉండండి" అన్నాడు ఇవాన్. భోజనం దగ్గర వారు కూర్చున్నప్పుడు, పెద్దవదిన ముఖం ఇబ్బందిగా పెట్టింది.

అప్పుడు పెద్దన్న "ఇవాన్! నీ గుడ్డలవాసన మీవదిన భరించ లేదంట, అక్కడ కూర్చో" అన్నాడు.

అప్పుడు ఇవాన్ "చాలామంచిది. నేను కూర్చుని తినే తీరికలేదు" అని రొట్టె జేబులోపెట్టుకొని పొలం వెళ్ళాడు.

మొదటి సైతాను ఆఖరివానికి సహాయం చెయ్యడానికి వచ్చింది. కాని చిన్న సైతాను కనిపించలేదు. నేలలో ఓ రంధ్రము కనపడింది. పరిస్థితి అర్థం చేసుకొని ఇవాన్ కోస్తున్న పంటలో దూరి ఆ పంట తెగకుండా చేసింది. అప్పుడు దాని తోక తెగిపోయింది. సాయంకాలం వరకు పనిచేసి ఇవాన్ ఇంటికి వెళ్ళాడు. తెల్లవారుజామున చీకటితో వచ్చి, పని ప్రారంభించాడు. కంకులు దుళ్ళ కొట్టసాగాడు. ఆ గింజలను ఇంటికి తీసుకొని వెళ్ళడానికి బండి కట్టుకొని తన చెల్లెలితో వచ్చాడు. ఆ గింజలలో దాక్కున్న సైతాన్ వీపుమీద ఇవాన్ చెయ్యిపడింది. ఎంత వదిలించుకోవాలని చూసినా సాధ్యము కాలేదు. ఇవాన్ చేతిలో చిక్కింది.

"నువ్వా సైతాన్! మళ్ళీ వచ్చావా?" అని గట్టిగా కొట్టబోయాడు. 'నన్ను వదులు, నేను వేరే సైతాన్‌ని. నీకు సహాయం చేస్తాను" అని ఏడ్చింది.

"ఏమి చేస్తావు?" అన్నాడు.

"నీకు గొప్ప సైన్యం ఇస్తాను" అన్నాడు.

"వాళ్ళు పాటలు పాడుతారా?" అడిగాడు ఇవాన్.

"ఓ పాడుతారు, ఆ గడ్డి అంతా ఇక్కడ వెయ్యి" అన్నది.

అలానే చేశాడు. అప్పుడు ఆ గడ్డి అంతా పెద్ద సైన్యమై బాండ్ వాయిస్తూ పాటలు పాడసాగారు.

"నాకు వీరితో పనిలేదు. వీరిని మళ్ళీ గడ్డిగా మార్చు. నేను కోరినప్పుడు సైన్యంగా మారాలి" అన్నాడు.

"అలానే!" అని ఆ సైన్యాన్ని గడ్డిగా మార్చింది.

"నన్ను వదులు, వెళ్తాను" అన్నది.

"దేవుడి పేరు మీద – మరలా రావద్దు" అన్నాడు.

దేవుని పేరు వినగానే ఆ సైతాను పెద్దగా మెరిసి నేలలో దూరిపోయింది. అక్కడ ఒక రంధ్రము ఏర్పడింది.

అతను ఇంటికి వచ్చేటప్పటికి టె్రాస్, అతని భార్య దిగులుగా కూర్చునివున్నారు.

"తమ్ముడు! మేము కష్టంలో ఉన్నాము. మరలా సంపాదించు కొనేటంత వరకు ఉండనివ్వు" అన్నాడు.

"సంతోషంగా ఉండండి" అన్నాడు ఇవాన్. కాని అతని దుస్తుల వాసనకి ఆ వదిన బాధపడిపోతుంది.

"తమ్ముడు! నీ దుస్తులవాసన మీవదినకు ఇబ్బందికరంగా ఉంది" అన్నాడు.

"ఓ అలాగే! నేను పశువులకు మేతవెయ్యాలి" అని రొట్టె ఒకటి బయటకు తీసుకొని వెళ్ళిపోయాడు.

రెండవ సైతాను ఇవాన్‌ను వెదుకుతూ వచ్చింది. అక్కడ తన ఇద్దరు సహోదరులు కనబడలేదు. కాని నేలలో రెండు రంధ్రాలు కనిపించాయి. సంగతి అర్ధం చేసుకొని ఇవాన్ దగ్గరకు వచ్చింది. ఇవాన్ గొడ్డలితో చెట్టు నరుకుతున్నాడు – తన అన్నలిద్దరికి రెండు ఇండ్లు కట్టాలని. అయితే ఈ సైతాను ఆ చెట్లని బలంగా ఊపుతూ ఉంది. అయినా అతను కష్టపడి నరుకుతు అలసిపోయి విశ్రాంతి తీసుకోసాగాడు. సైతాన్ తనపని బాగుంది అనుకొని ఓ కొమ్మమీద పండుకొని నిద్రపోసాగింది. ఇంతలో ఇవాన్ మరలా ఓ చెట్టు నరికాడు. ఆ చెట్టు పడిపోతూ సైతాన్ మీద పడింది. ఇవాన్ అది చూచి సైతాన్ని గొడ్డలితో నరకబోయాడు. "మళ్ళీ వచ్చావా?" అన్నాడు.

"నేను వేరేదానిని, నన్ను చంపకు, నీకు కావలసినంత బంగారం ఇస్తాను. చూడు – ఈ రెండు ఆకులు రెండు చేతులమధ్య పెట్టుకొని నలుపు" అన్నది. అలా నలుపు తుంటే బంగారం ముక్కలుగా పడసాగింది.

"ఈ బంగారం ముక్కలు పిల్లలు ఆడుకోవడానికి పనికివస్తాయి" అన్నాడు.

"నన్ను వదులు వెళ్తాను" అన్నది.

"దేవుడి పేరుమీద – ఇంక రావద్దు" అన్నాడు. వెంటనే మెరుపు మెరిసింది. ఆ సైతాన్ నేలలోకి వెళ్ళిపోయింది. అక్కడ ఓ రంధ్రం ఏర్పడింది.

పెద్దన్న ఇవాన్‌తో "నా దగ్గర సైన్యముంటే మరలా నేను గొప్పవాడిని అవుతాను" అన్నాడు.

"అలా అయితే నేను సైన్యము ఇస్తాను" అని ఇవాన్ ఓ మూటగడ్డితో సైన్యము చేసి ఇచ్చాడు.

ఇది చూసి టెర్రాస్ "నా దగ్గర బంగారం ఉంటే నేను బాగా బ్రతుకుతాను" అన్నాడు. ఇవాన్ ఎండిన ఆకులతో బంగారం చేసి అతనికి ఇచ్చాడు.

తర్వాత ఇద్దరు అన్నలు ఒక చోట చేరి "నీ దగ్గర ఉన్న డబ్బు కొంత నాకు ఇవ్వు. అది నా సైన్యం పోషణకు సరిపోతుంది. నా సైన్యంలో కొంత నీకు ఇస్తాను, నీ ఆస్థిని కాపాడుతుంటారు" అని పెద్దన్న అన్నాడు. తర్వాత ఇద్దరు అన్నదమ్ములు ఐశ్వర్యవంతులై పరిపాలకులయ్యారు.

ఇవాన్ తన తల్లిదండ్రులను, చెల్లెలిని పోషిస్తూ సంతోషంగా ఉన్నాడు. ఒకరోజు వాళ్ళ పెంపుడు కుక్క చాల పెద్దదయి చనిపోయే స్థితిలోకి వెళ్ళింది. ఇవాన్ దాన్ని ఎత్తుకొని పంచలోనికి తీసుకొని వచ్చాడు. దానికి రొట్టె పెడుతున్నాడు. సైతాను బిడ్డ ఇచ్చిన చెట్టు మూలిక అతని జేబులో నుండి క్రిందపడింది. ఆ కుక్క దానిని మ్రింగి వేసింది. అంతే! వెంటనే లేచి హుషారుగా గెంతటం ప్రారంభించింది. ఇవాన్ తల్లిదండ్రులు కూడ ఈ సంగతి చూశారు.

ఆ రోజుల్లో ఆ దేశరాజుగారి ఏకైక కుమార్తెకు చాలా జబ్బు చేసింది. ఎన్ని వైద్యాలు చేసినా బాగుపడలేదు. అప్పుడు ఆ రాజు 'ఎవరైనా తన కుమార్తెను స్వస్థపరిస్తే, అతను ఒంటరివాడైయుంటే తన కుమార్తెను ఇచ్చి పెండ్లి చేస్తాను' అని చాటింపు వేయించాడు. ఇవాన్ వెళ్ళి ఆ రాజ కుమార్తెకు ఆ మూలిక ఇచ్చినపుడు ఆమె బాగుపడింది. అప్పుడు ఇవాన్‌కి రాజకుమార్తె భార్య అయింది. ఇవాన్ తల్లిదండ్రులను, చెల్లెలిని రాజభవనంలోకి తీసుకొనివెళ్ళాడు.

రాజుగారు చనిపోయిన తర్వాత ఇవాన్ తన రాజవస్త్రాలు తీసివేసి పొలంపని ప్రారంభించాడు. దేశమంతా ఇవాన్ వెఱ్ఱివాడు అనేవారు. "ఏమండి! మిమ్మల్ని అందరు వెఱ్ఱివాడు అంటున్నారు" అని అతని భార్య అన్నది.

"అంటే ఏమిలే" అన్నాడు. కాని అతని భార్యకు ఒక సామెత గుర్తుకు వచ్చింది. సూది వెంబడి దారం వెళ్ళాలి అనేది. అప్పుడు రాజకుమారి కూడ తన ఖరీదయిన దుస్తులు మార్చి పొలంలో పనికి వెళ్ళి కూర్చునేది. కొంతకాలానికి వారిద్దరు అన్యోన్యంగా జీవించసాగారు.

ఇవాన్ ఈ విధముగా వెఱ్ఱివాడై రాజ్యాన్ని పరిపాలిస్తున్నాడని ఆ దేశంలోని గొప్పవారు, చదువుకున్న వారు, వేరే దేశానికి వలస వెళ్ళిపోయారు. వెఱ్ఱివారు మాత్రం

ఇవాన్‌ని రాజుగా గుర్తించి, వారుకూడా కష్టపడి పొలంపని చేయసాగారు. అందరు సమాధానముగా, సంతోషంగా జీవించసాగారు.

ఇప్పుడు ఈ మూడు చిన్న సాతానుల తల్లియైన పెద్ద సాతాను తన బిడ్డలకొరకు వేచివుండి విసిగిపోయి తనే బయలుదేరింది. పెద్దవాడైన సిమియోను దగ్గరికి ఓ సైన్యాధికారివలె వచ్చింది. అతనితో మాట్లాడి అతనిని సైన్యాధికారిని చేసారు. ఆ సైతాను తుపాకులను విపరీతముగా తయారు చేయించింది. అన్నిరకాల మారణహోమాలు చేయించి ప్రక్కనున్న రాజుతో యుద్ధానికి బయలుదేరారు. అక్కడ జయము వచ్చింది. ఇక సిమియోను సంతోషంతో తన ఆదాయముతో ఆయుధాలను సంపాదించి దేశములోని యవ్వనస్తులను, ఆడవారినికూడా యుద్ధంలో చేర్చారు. మరో దేశముమీద యుద్ధానికి బయలుదేరారు.

సాతాను అదే సమయములో శత్రురాజు మెదడులో ప్రవేశించి గాలిలో ఎగిరే విమానాలను, దూరప్రాంతాలకు బాంబులు వేసే రహస్యాన్ని నేర్పించింది. అందువలన సిమియోను యుద్ధంలో పూర్తిగా ఓడిపోయాడు.

సాతాను అక్కడినుండి అతని తమ్ముడు టెర్రాస్ వద్దకు చేరింది. పెద్ద వాణిజ్యవేత్తగా అతనితో డబ్బంతా ఖర్చు చేయించింది. గొప్ప లాభాలు తెచ్చాడు. ఆ దెబ్బతో టెర్రాస్ సంతోషంతో తన దగ్గర ఏమి లేకుండా వ్యాపారంలో పెట్టాడు. టెర్రాస్ ఓ పెద్ద భవనసముదాయం కట్ట నారంభించాడు. సగము పని జరిగిన తర్వాత పనివారు రావడం మానేశారు. ఎంత డబ్బు ఇచ్చినా పనికి రావడంలేదు. సంగతి విచారిస్తే ఈ వాణిజ్యవేత్త పనివారికి విపరీతమైన కూలి ఇచ్చి టెర్రాస్ పనిని పాడుచేశాడని తెలిసింది. కొంత కాలానికి టెర్రాస్ పూర్తిగా ఓడిపోయాడు. ఆ సమయంలో సిమియోను టెర్రాస్ దగ్గరికి వచ్చి "నాకు సహాయం చెయ్యి" అన్నాడు.

"నేను అన్నం తిని చాలారోజులు అయింది. నీకెలా సహాయ పడగలను?" అన్నాడు టెర్రాస్. ఆఖరుగా పెద్దసాతాను ఇవాన్ దగ్గరికి ఓ సైనికాధికారిగా వచ్చాడు. "సైన్యము లేకుండా రాజ్యము ఎలా ఏలుతావు?" అన్నాడు.

"నాకు అనుమతి ఇవ్వు, నీకు పెద్ద సైన్యము తయారుచేస్తాను" అన్నాడు.

ఇవాన్ "సరే! తయారుచెయ్యి" అన్నాడు.

సాతాను దేశములో అంతా తిరుగుతూ "సైన్యములో చేరండి, గుండు గీయించుకోండి, మీకు ఎర్ర టోపీలు ఇస్తాను" అని చెప్పనారం భించాడు. (ఆ దేశములో సైనికులు గుండు గీయించుకుంటారు).

"మీకు మంచి బ్రాందీ ఇస్తాను" అన్నాడు.

అప్పుడు వెఱ్ఱివారైన ఆ దేశప్రజలు ""మేము త్రాగే బ్రాందీ, ఓడ్కా మా ఇంట్లోనే తయారవుతుంది. మేము ధరించే టోపీలు మా అక్కచెల్లెళ్లే తయారుచేస్తారు" అని చెప్పారు.

"నీ ప్రజలు సైన్యములో చేరడానికి ఇష్టపడడం లేదు. నేను వారిని బలవంతముగా సైన్యములో చేరుస్తాను" అన్నాడు.

ఇవాన్ - "సరే అలానే చెయ్యి" అన్నాడు.

సాతాను దేశములోనికి వెళ్ళి "సైన్యములో చేరని వారినందరిని చంపేస్తాను" అన్నాడు.

అప్పుడు వారు "సైన్యములో చేరినా చచ్చిపోవడానికే కదా! కాబట్టి మమ్మల్ని నువ్వే చంపు" అన్నారు.

"ఓరి పిచ్చివాళ్ళలారా! యుద్ధంలో సైనికుడు చావవచ్చు, బ్రతకవచ్చు. కాని ఇప్పుడు నేను ఖచ్చితముగా చంపుతాను" అన్నాడు. తర్వాత అందరు ఇవాన్ దగ్గరికి వెళ్ళారు. "మేము సైన్యములో చేరకుంటే నువ్వు చంపుతావా?" అని అడిగారు.

"ఓరి వెఱ్ఱివారలారా!" అని నవ్వి, "నేను మిమ్మల్ని చంపేటటువంటి వెఱ్ఱివాడనా? అది మీ ఇష్టం" అన్నాడు.

"అయితే మేము సైన్యములో చేరము" అన్నారు.

సాతాను తన పన్నాగములన్నీ ఫలించలేదని ప్రక్క రాజ్యములోని రాజుతో చేరి, ఇవాన్ రాజ్యము మీదికి యుద్ధానికి వచ్చాడు. ఇవాన్ "వాళ్ళని రానివ్వండి" అన్నాడు. సైనికులు వచ్చి ధాన్యము, డబ్బు దోచుకోవడం ప్రారంభించారు. స్త్రీ పురుషులందరు నిలబడి చూస్తున్నారు. కాని ఎవ్వరు వారిని వారించలేదు. ఈ సంగతి వారి రాజుకు తెలిసి, "అందరిని హింసించండి" అన్నాడు.

సైనికులు మనుష్యులను హింసిస్తుంటే, వారు ఏడుస్తూ "మీరు కూడా మాతోవుండి మాలా సంతోషంగా వుండండి. మీకు కావాలంటే ఇంకా ఇస్తాము" అన్నారు. అప్పుడు ఆ సైనికులందరు హింసను మాని అక్కడే ఉండిపోయారు.

తర్వాత సాతాను ఓ గోతాము నిండా బంగారం, నాణాలు తీసుకొని ఓ పెద్దమనిషి వేషంలో ఇవాన్ దగ్గరికి వచ్చి "నీ మంచితనమునకు బహుమతిగా మంచి సౌధాలు నిర్మిస్తాను" అన్నాడు.

ఇవాన్ "అలాగే కానియ్" అన్నాడు. "నువ్వు కూడా మాతో నివశించు" అన్నాడు.

ఆ ఆసామి దేశములోనికి వెళ్ళి ఆ వెఱ్ఱివారందరిని పోగుచేసి "మీరు చిన్నకొంపల్లో పందులవలె జీవిస్తున్నారు. మీకు బంగారు నాణాలు ఇస్తాను. ఇండ్లు కట్టండి" అన్నాడు. వారు ఇండ్లు కట్టేటప్పుడు విపరీతముగా బంగారు నాణాలు ఇచ్చాడు. వాని ఇండ్లు సగం పూర్తి అయిన తర్వాత అందరు పనిలోకి రావడం మానివేశారు.

ఆ ఆసామి మరలా ప్రజలను పిలుస్తూ "ఈసారి మరి ఎక్కువ నాణాలు ఇస్తాను, రండి" అన్నాడు.

"ఇక మేము ఆ నాణాలు ఏమి చేసుకోవాలి? మాకు వాటిమీద ఇష్టంపోయింది. మా పిల్లలు ఇప్పుడు వాటితో ఆడుకోవడం లేదు" అన్నారు. ఆ ఆసామి బజారు వెళ్ళి బంగారు నాణాలతో ఏదైనా తినటానికి కొనబోతే ఆ వెఱ్ఱివాళ్ళంతా "అవి మాకు వద్దు' అన్నారు.

అతను ఆకలికి అల్లాడిపోయాడు. అతను ఏ కష్టం చెయ్యడానికి ఇష్టపడడు. సాధారణ భోజనం అతనికి నహించదు.

"సరే! నీకు అన్నం పెడతాను, కాని యేసు నామంలో కొంచెం అన్నం పెట్టండి" అని అడగమంటే చాలా కోపపడి వెళ్ళిపోయాడు. 'యేసు' అనే పేరు వింటేనే వణికిపోతాడు. ప్రజలలో కొందరు ఇవాన్ దగ్గరకు వచ్చి ఆసామి సంగతి అంతా చెప్పారు. అప్పుడు ఇవాన్ "అయితే అతనిని గొఱ్ఱెలు కాయటానికి వెళ్ళమనండి" అన్నాడు.

ఇష్టం లేకపోయినా ఆకలికి తట్టుకోలేక ఆసామి వేషంలో ఉన్న ఆ పెద్ద సాతాను గొఱ్ఱెలు కాయటానికి వెళ్ళి భోజనానికి ఇవాన్ ఇంటికి వెళ్ళాడు. ఇవాన్ చెల్లెలు భోజనం పనివారికి భోజనం వడ్డిస్తోంది. ఆసామి దగ్గరకు వచ్చి "నీ చేతులు చూపించు" అని సైగచేసింది. ఆసామి చేతులు చూపాడు.

"నీ చేతులు తెల్లగా ఉన్నాయి. గోళ్ళు పెరిగాయి. నువ్వు ఏమి పనిచేసినట్లు గుర్తులు కనబడడం లేదు. అలా దూరంగా కూర్చో. పనిచేసి కష్టపడిన వారంతా తినిన తర్వాత మిగిలితే నీకు పెడతాను" అని సైగలతో చెప్పింది. "లేకుంటే యేసు నామమున అడుగు" అన్నది.

ఆసామికి పిచ్చి కోపం వచ్చింది. ఇవాన్ దగ్గరకు వెళ్ళాడు. "నీ రాజ్యంలో చేతులతో కష్టపడిన వారికే అన్నం పెడతారు. ఇదేమి న్యాయం? చేతులతో కష్టపడి పనిచేసిన దానికంటే తలతో (మెదడుతో) పనిచేస్తేనే ఎక్కువ కష్టాలు పడాల్సి వస్తుంది" అన్నాడు.

"అలాగా! అయితే తలతో పనిచెయ్యడం ఎలాగో నువ్వు ప్రజలకు నేర్పించు. ఈ ఊరిమధ్యలో ఎత్తైన స్తంభం ఉంది. మెట్లమీదుగా పైకి వెళ్ళి ప్రజలకు బోధించు" అన్నాడు.

ఆసామి కష్టపడి పైకి వెళ్ళి తలతో (మెదడుతో) ఎలా పనిచెయ్య వచ్చునో చెప్పడం మొదలుపెట్టాడు. ప్రజలు విని, పనిపాట చేసుకోవడానికి పొలం వెళ్ళిపోయారు. ఆసామి మూడురోజులు వారికి ఉపన్యాసం ఇచ్చాడు. కాని ప్రజలు విని, వెళ్ళిపోయారు. ఆసామికి ఆకలివేసింది. తల తిరుగు తోంది, నీరసం వచ్చింది. ఊగిపడ్డాడు. తలకి దెబ్బ తగిలింది. ఇంకా అలానే ఊగుతూ... తలక్రిందులుగా ఊగుతున్నాడు.

ఇవాన్, అతని భార్య వచ్చారు. 'అయ్యో! తలతో పనిచేస్తే కూడా చేతులకు కాయలు కాచినట్లు తలకి దెబ్బలు తగులుతాయేమో' అనుకొని "ఆసామి క్రిందకు దిగిరా! తలతోనే అన్నం తిందువుగానీ" అని అరిచారు. ఆ పెద్ద సాతాను అలానే తలక్రిందులుగా నేలమీదపడింది. తలపడిన చోట నేలకి రంధ్రం ఏర్పడి లోపలికి వెళ్ళిపోయింది. అక్కడ రంధ్రము ఏర్పడడం చూచిన వెఱ్ఱివాడైన ఇవాన్ ఇది నాల్గవ సాతాను. అయితే చాలా పెద్ద సాతాను అనుకొన్నాడు.

ఇవాన్ ఇప్పటికీ జీవిస్తున్నాడు – వెఱ్ఱివాడు. ఆ ప్రజలు కూడా వెఱ్ఱివారే! సంతోషంగా ఉంటారు. చేతులతో కష్టపడతారు. ఎవ్వరైనా వస్తే, ఆకలి అంటే అన్నము పెడతారు. ఇవాన్ తల్లిదండ్రులు, చెల్లెలు, భార్య, పెద్దన్న కుటుంబము, చిన్నన్న కుటుంబము అంతా ఒకచోటే సంతోషంగా జీవిస్తున్నారు.

**ఆ దేశంలో ఒకటే చట్టం. అదేమంటే – కాయలు కాచిన చేతులుగలవారికి భోజనం – బల్లమీద పెడతారు. నున్నని మెత్తని చేతులు ఉన్నవారికి – మిగిలినది, అడుగు బొడుగు పెడతారు.**

# క్రైస్తవులు భయపడతగునా? 3

**విశ్వాస ఆత్మ – పిరికి ఆత్మ :**

కొరింథీయులకు వ్రాసిన రెండవ ఉత్తరంలో పౌలుగారు విశ్వాసము ఆత్మయైయున్నది అన్నాడు.

2కొరింథి 4:13. కృప యెక్కువ మంది ద్వారా ప్రభలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు విస్తరింపచేయు లాగున సమాప్తమైనవి మీ కొరకై యున్నవి. విశ్వసించితిని గనుక మాటలాడితిని. అదేవిధము ఆయన తిమోతికి వ్రాసిన రెండవ పత్రికలో భయము అనేది ఆత్మ అయి ఉన్నది.

2తిమోతి 1:7. దేవుడు మనకు శక్తియు, ప్రేమయు ఇంద్రియ నిగ్రహములోగల ఆత్మనే ఇచ్చెను గాని పిరికితనము గల ఆత్మను ఇవ్వలేదు. విశ్వాస ఆత్మను మనం దేవుని వాగ్ధానాలను వరుసగా పట్టుకొని చూడడం ద్వారా పొందము. విశ్వాసమనునది అనేక సూత్రాలు కలిగిన పద్ధతి ప్రకారము నడిచే చట్టము కాదు. భయము అనేదానికి ఒక పద్ధతి అంటూ ఏమి ఉండదు. పైగా భయపడేవ్యక్తి చాలా బుద్ధిహీనుడు అవుతాడు. ఒకసారి భయానికి చోటిస్తే ఇక మనం చేసే బుద్ధిలేని పనులు మనము మనలోనుండి వస్తాయి.

బైబిలు అల్పవిశ్వాసము, విశ్వాసము. అసలు విశ్వాసము లేని స్థితి గురించి మాట్లాడుతున్నాడు. కాబట్టి విశ్వాసానికి కొలబద్ధలున్నాయి. అదేవిధంగా భయానికి కూడా ఉన్నాయి. యేసుప్రభువు నిద్రలేచిన తర్వాతనే శిష్యులు మరీ భయపడ్డారు. మిక్కిలి భయపడిరి అనే మాటలలో ఎంతో భయపడ్డారు అని అర్ధము. అప్పుడు కొంచెం భయము తర్వాత ఆకస్మికముగా కలిగిన భయంలో వారున్నారు. ఇది భయము విషయములో కలిగితే విశ్వాసంవిషయములో కూడా అంతే జరుగుతుంది. కాబట్టి భయాన్ని కనుగొనటం మనం నేర్చుకొని ఉండాలి. విశ్వాసమును గురించిన సందర్భాలను మనకు చెప్పేవాళ్ళు చాలామంది ఉంటారు. కాని వారు విశ్వాసములో నడుచుటలేదు. నిజం చెప్పాలంటే వారి జీవితము భయముతో జల్లించబడు తుంది. ఒణుకుచున్న వారి గొంతులోను వారి కండ్లలోను చూడవచ్చును వారు విశ్వసిస్తున్నామని చెప్పే దానికి చేసేదానికి వ్యతిరేకముగా ఉంటారు.

భయాన్ని వెంబడించవద్దు అది చెడ్డ స్థలానికి తీసుకొని పోతుంది. అది దేవుని వలన కలిగినది కాదు. సాతాను వలన కలిగినది అంటే అది ఓ మనిషిని నాశనములోనికి నడుపుతుంటుంది. కొన్నిసార్లు మనుష్యులు డాక్టర్ల దగ్గరికి వెళ్ళరు. ఎందుకంటే దేవుడు మనుష్యులను నమ్మవద్దన్నాడు అని అంటారు కాని అక్కడ యదార్ధత ఏమిటంటే డాక్టరు ఆపరేషన్ చేస్తారేమోనని. ఇంకా ఏదైనా భయం కలిసి వస్తుందని వెళ్ళరు. ఆవిధముగా ఉండరాదు. దేవుడు వైద్యుని దగ్గరకు నిన్ను వెళ్ళవద్దని చెబితే మంచిదే. దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడు అని గట్టిగా నమ్ము. విశ్వాసము అనునది ఆత్మీయమై అది హృదయానికి సంబంధించినది. కనుక నీవు దానిని గట్టిగా అనుసరించాలి. చక్కని మార్గములో మాట్లాడడం విశ్వాసము కాదు. విశ్వాసము హృదయమునకు సంబంధించినది. అది అభివృద్ధి చెందాలి. వాక్యమును ఎల్లప్పుడు ధ్యానిస్తూనే ఉండాలి.

మన కోరికను బట్టి కాని అవసరతను బట్టి కాని కాక, విశ్వాసము వినుట వలన వస్తుంది. వినుట క్రీస్తును గూర్చిన మాట ద్వారా వస్తుంది (రోమా 10:17) క్రీస్తు అనగా అభిషేకించబడిన వాడు. అభిషేకించబడడమంటే శక్తి పొందుటయై యున్నది. విశ్వాసమంటే శక్తి గల దేవుని మాట. లేక అభిషక్తుని మాట ద్వారా కలుగుతుంది. వాక్యము అంటే గ్రీకు భాషలో రీమా . మన బైబిలు ఉపదేశకుని ద్వారా పరిశుద్ధాత్ముడు బయలుపరచిన వాక్కు నీ ఆత్మలో నీకు ఉపదేశము కలుగుకపోతే (విశ్వాసము అనునది హృదయము నకు చెందినదని జ్ఞప్తికి ఉంచబడింది) వాక్యమును గూర్చినది అంటే నీకు ఇంకా నీకు అధికారము ఇవ్వబడలేదన్నమాట. అది నీకు ఇక కలుగదు అని భావన కాదు. వాక్యమును చదువుతూ ధ్యానిస్తూ దాని గూర్చి పెద్దగా మాట్లాడుతూ అది నీకే సంభవిస్తున్నట్లుగా భావిస్తూ పరిశుద్ధాత్ముడు నీకు ఉపదేశిస్తూ (దిరెహ్మా) నీ ఆత్మలో అది బయలుపరుస్తాడు. అప్పుడు నీవు దాని ఆత్మీయ వాగ్ధానము పొంది పర్వతములతో మాట్లాడగలవు. దేవుని వాగ్ధానములన్నీ ఔనన్నట్లుగానే (1కొరింథి 1:20) ప్రతి విశ్వాసికి ఉన్నవి.

కాబట్టి యోహాను 8:31,32 యేసు చెప్పిన విధముగా కొనసాగండి. ఎంతకాలం పదుతుంది. నీవు అభిషేకించ బడుటకు ఎంతకాలము ధ్యానించాలని నీవు తీర్మానము చేసుకున్నావు? అది నీ నిర్ధారణ. అది మనమీదకు రావాలని దేవుడు ముందుగానే అభిషేకించి వాగ్దానము చేసియున్నాడు. నీ వైపుననే ఉన్నది. సమస్యలను పరిష్కరించువాడు అని జ్ఞప్తి గలిగియుండాలి. తన మాటలు ఆత్మ అని – అవి పలికినందువలన పరిస్థితులను మార్చగలదు.

యోహాను 6:63. **– ఆత్మయే జీవింపచేయుచున్నది. శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవి.**

యేసు మాటలు దేవుని మాటలు వాటి పని నెరవేర్చకుండా అవి వెళ్ళిపోవు. ఆకాశమును భూమియు గతించునుగాని నా మాటలు ఏ మాత్రము గతించవు. మత్తయి 24:35. కాబట్టి యేసుమాటలు సముద్రము మీద తుఫానును ఆపివేయగలవని యేసుకు తెలియును. నీ మాటలు నీవు చెప్పిన పని నెరవేర్చాలంటే దేవుడు చెప్పినది అని ప్రార్థించు. బైబిలు అంతా దేవుడు పలికిన మాటలై యున్నవి. బైబిలు చెప్పిన విధముగా నీవు పలికితే యేసు ప్రభువు తుఫానును ఆపుటకు ఏమి చేశాడో అదే నువ్వు చేస్తున్నావన్నమాట. యేసుప్రభువు యోహాను 21:19 నన్ను వెంబడించుము అన్నాడు. ఇప్పటి నీ పరిస్థితులకు తగిన వాక్యమును ఎన్నుకొని నీ హృదయములో నిలబడేంతవరకు ధ్యానించు. వాగ్దానములు నీలో నెరవేరుచున్నవని నిన్ను ఒప్పింపచేయునది వాక్యధ్యానమే. ఇది వాగ్దానమని మరచిపోవద్దు. దేవుడు అబద్ధమాడడు.

ఈ భూమి మీద మనకు కేటాయించబడిన సమయంలో మనం జీవించినంత కాలములో ఆయన మనకొరకు చూపించిన పద్ధతులనే మనం చేసి దేవుని సంతోషపరచాలనే మన కోరికను బట్టి పరలోకములో మనకు బహుమానములు ఏర్పరచబడినవని జ్ఞప్తికి యుంచుకొనుము. నేను విశ్వాసంలో వాక్యమును గురించి నెరవేర్పుపొందకముందే దేవుని రాకడ జరిగితే హల్లెలూయా! దేవుని స్తుతించుడి. పెండ్లి కుమార్తె వివాహ వధువునకు దేవుని కృపవలన విడుదలపొంది నందువలన దేవుని స్తుతించెదను. మన కివ్వబడిన ప్రతి నిమిషము దేవుని యందు విశ్వాసము వృద్ధిచేసికొనుటకై ధ్యానములో ఉందుదము గాక. అవే మన బహుమానములకు మూలము. ఒకవేళ దేవుడు తన రాకడ విషయము ఆలస్యము చేస్తే దేవుని శక్తి సహాయము ఆశ్చర్యకార్యములు చేయుటకు సహాయపడుతుంది.

అవసరమైనప్పుడెల్లా మనకాత్మీయ వాగ్దానములు పొందుటకు మన విశ్వాసమును అభివృద్ధి చేసుకొనవల యుననే కొరవ గల తన బిడ్డ యొక్క ఆశ తీర్చుటకు మన తండ్రి ఎల్లప్పుడు సిద్ధముగా ఉన్నాడు. వాగ్దానములు నెరవేర్చుకొనుటకు ఆత్మలో నీవు అత్యున్నతస్థాయిలో ఉండనవసరములేదు. ఏదైనా ఒక అత్యవసర పరిస్థితి ఏర్పడి వుంటే దేవుని వాక్యము పలికి – పరమందున్న తండ్రి మన స్థితిని చూస్తూ అవసరమైతే మనకు సహాయం చేస్తాడని నమ్మి పూర్తి విశ్రాంతిలో పండుకోవాలి. ప్రారంభములో చిన్న చిన్న సందర్భాలలో విశ్వాసము తర్ఫీదు ప్రారంభిస్తే పెద్ద సమస్యలు వచ్చినపుడు ప్రభువు మనకున్న కొద్ది విశ్వాసము వాక్యములో పరిపక్వత వచ్చేంతవరకు ఆశీర్వదించుతాడు. నీవు నీ విశ్వాస సాధనలో అనాలోచితముగాను లేక అవివేకముగాను పలికితే అది పనిచేయకపోవచ్చు అప్పుడు నీ విశ్వాసము సవాలును ఎదుర్కొని భయము నిన్ను ఆవరించవచ్చును. నిన్ను నీ హృదయమే నడిపించాలి అని గుర్తుంచుకోండి. దేవుని ఆత్మ హృదయంలో నివశిస్తాడు కాని మెదడులోనే పరిశుద్ధాత్ముడు నీకు మార్గదర్శిగాను ఉపాధ్యాయునిగాను పంపించ బడ్డాడు. కనుక నీవు నీ విశ్వాసమును ఎక్కడ ఏ పరిస్థితులలో మాటలాడవలెనో నడిపిస్తాడు. కావున నీవు జాగ్రత్తగా పరిస్థితులను ఎంచుకొంటే అంతే జయకరముగా ఉంటావు. అయితే ప్రయత్నించటానికి భయపడవద్దు. మరియు భయముతో పనిచేయవద్దు.

భయాన్ని ఎలా పారద్రోలాలో మీకు నేను చూపిస్తు న్నాను. విశ్వాసము, ప్రేమ భయాన్ని పారద్రోలును. క్రైస్తవ జీవితములో విశ్వాసానికి సరియైనది మరొకటి లేదు కనుక నేను విశ్వాస సూత్రాల మీద నడిపిస్తున్నాను.

రోమా 5:2. **2. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై అందులో నిలచి ఉండి దేవుని మహిమపర్చటానికి నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నారు.**

పైన చెప్పిన వచనమును బట్టి కృప వలన మనము

సమస్తము ఆయన కృపను విశ్వాసము ద్వారా పొందుచున్నాము. ఈ జీవితములో మనము పరిపాలించేది కృపవలననే.

రోమా 5:17 - **మరణము ఒకని అపరాధము మూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేసుని యెడల కృపాబాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవముగలవారై మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకరి ద్వారానే ఏలుదుము.**

కాబట్టి - దేవుని గూర్చి మనము విస్తారము తెలుసుకొనే కొలది ఎక్కువ కృపలోనికి వెళ్తాము. మనము నాలుగు సువార్తలతో బాగా పరిచయము కలిగి ఉంటే ఆయన ఏ పరిస్థితిలో ఎలా ప్రవర్తించాడో తెలుసుకొని యేసులాగా ప్రవర్తిస్తాము.

భయాన్ని పోగొట్టుకొనే విషయాలు ఎక్కువగా మాట్లాడుకున్నాము. ఇప్పటికి నేను ఇక్కడ ఆగి, నేను విశ్వాసములో ఎత్తునుండి ఇంకా ఎత్తుకు ఎదగటానికి దేవుని వాక్యాల్ని రాత్రింబవళ్ళు ధ్యానము చేస్తాము. యేసుప్రభువు రాకడలో మనం ఎత్తబడటానికి కావలసిన కృప పొందుతాము. నీవున్న పరిస్థితులలోనే ఉండి దేవుని వాగ్దానాలను తెలుసుకొంటు విశ్వాసాన్ని పెంచుకుంటూ పాపులమీద దేవుని కోపము మండినప్పుడు ఆ గుంపులో నీవు లేవని ప్రజలకు తెలుసా. ఇప్పుడు లోకములో ఏమి జరుగుతుందోనని నీ కన్నులు అటు త్రిప్పవద్దు. ఈ లోకములో జరుగబోయే చెడ్డకార్యాలలో పడిపోకుండా తప్పించే దేవుని వాగ్దానాలను ధ్యానించవలసి ఉంది.

సత్యము నాదరించు నీతిగల జనము ప్రవేశించునట్లు ద్వారము తీయుడి.

**ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. (యెషయా 26:2)**

యేసు మీదనే మనసు ఆనుకొని దేవుని వాగ్ధానాలను ఎల్లప్పుడు మననం చేసుకుంటూ మరల మరల తలచుకుంటూ మన మనస్సు ఆత్మ దేవునిమీద లగ్నమగునట్లు ఆచరించండి.

## మూడవ భాగం

ప్రపంచములోని అనేక ప్రాంతాలలో అనేక విధములుగా క్రైస్తవులు హింసించబడినందున, ఈ భయానిక వాతావరణమును ఎలా జయించాలో ఒక పద్ధతిని నేర్చుకుంటున్నారు. భయం నిన్ను ముట్టడించినపుడు దానికి ఎదుర్కొనే విధానమును మీకు నేర్పించటమే నా ధ్యేయము. విశ్వాసము వలెనే భయము కూడా మానవ ఆత్మలో నివశిస్తూ ఉంటుంది. దేవుని దగ్గరనుండి మనకు విశ్వాసము ఏ విధముగా కలుగుతుందో అదే విధముగా భయమను దయ్యాలు మనకు కనిపిస్తుండిరని బైబిలు గ్రంధము ద్వారా మనము తెలుసు కొంటున్నాము.

యోబు 3:25. **25 - ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది.**

**నాకు భీతి పుట్టించినదే నా మీదకు వచ్చుచున్నది.**

పై విషయాన్ని బట్టి నీవు దేని గురించి అయినా భయపడితే అదే నీకు సంభవించుచున్నది. అంటే విశ్వాసము కూడా కలుగుచున్నది. మార్కు సువార్త 4:41లో యేసు శిష్యులు ఏ విధముగా మిక్కిలి భయపడ్డారో అదే విధముగా యోబు భయపడటం కాదు గాని మిక్కిలి భయపడ్డారు. తన కుటుంబాన్ని - ఆస్థిని పోగొట్టుకొనే విషయం - కాదు, తనను విడిచిపోతారేమోనని భయపడియున్నందున ఆ భయమే అయస్కాంతములాగా తన జీవితాన్ని లాగివేసినది.

భూమి మీద అప్పుడు నివశిస్తున్న మనుష్యులందరిలో యోబు నీతిమంతుడే - కాని దేవుని యందలి విశ్వాసముతో ఆయన తన లోక సంపదను తన కుటుంబాన్ని ఆయన కాపాడుతాడని నమ్మిక. అవి పోతాయేమోనని భయపడ్డాడు. అతనికి విశ్వాసము ఉన్నది. కాని అది తప్పు దారిలో ఉన్నది. తన సమకాలీనులలో యోబు ఒక్కడు నీతిమంతుడై యుండెనని బైబిలు చెప్పుచున్నది. కాని దేవుడు తనను కాపాడి ధనవస్తు రూపములో తనను ఆశీర్వదించుతాడనే విశ్వాసముతో జీవించుట లేదు. అతనికి విశ్వాసము ఉన్నది. కాని ఆ విశ్వాసము సరికాని స్థితిలో ఉన్నది. తన దీవెనలను ఏదో కీడు వచ్చి నాశనము చేస్తుందని నమ్ముతున్నాడు. వ్యతిరేక స్థితిలో ఉన్న అతని విశ్వాసము కీడు కలుగుజేస్తుంది. అతనికి విపత్తు కలుగజేయుట దేవుడు మనలో భయమును గురించి - అది ఎంత నాశనము మనకు కలిగిస్తుందో నేర్పించాడు.

తిరిగి జన్మించిన ప్రతి క్రైస్తవునికి దేవుని యెడల మనం ఉంచవలసిన విశ్వాసమును ఎంతో కొంత గ్రహించియున్నాడు. (రోమా 12:12) దానిని మనము వృద్ధి చేసుకొనమని ఉన్నది. విశ్వాసమును కలిగి యుండుట

మాత్రమే మనకు మరణ భయమును జయించ గలుగుతున్నాము. దీనిని మనకు విశదపరచుటకే మనుష్యకుమారుడు ప్రత్యక్ష పరచబడ్డాడు.

హెబ్రీ 2:14,15. **కాబట్టి ఆ పిల్లలు రక్త మాంసముగల వారైనందున ఆ ప్రకారము మరణము యొక్క బలముగలవానిని అనగా అపరాధిని మరణము ద్వారా నశింపజేయుటకును జీవితకాలమంతయు మరణభయమునకు లోబడినవారిని విడిపించుటకును ఆయన కూడ రక్తమాంసములతో పోలినవాడాయెను.**

పై వచనమును బట్టి మరణభయము బంధకముల లోనికి నడిపిస్తుంది. భయము బంధకము కలిసి వెళ్తుంటాయి. ప్రజలు అన్నిటికి భయపడుతుంటారు. తమ ఉద్యోగము తమ కారు తమ వస్తువులు ఇంకా ఎన్నో పోతవేమోనని భయపడుతుంటారు భయము ప్రతిచోట కనపడుచున్నది. ప్రజలు భయభ్రాంతులైనపుడు శత్రువుకు అది సంతోషకరమైన సన్నివేసము. ఎందుకంటే ఆ ఇంట్లో ప్రవేశించుటకు అతనికి ఆహ్వానము దొరికినది. అయినను హెబ్రూ పత్రికలో చెప్పబడిన విధముగా సాతాను అతని శక్తులనుండి రిక్తునిగా చేయబడ్డాడు. సాతానుడు పడగొట్టబడినవాడయినందున అతని మీద మనకు అధికారము కలదని క్రైస్తవులు ఎరుగక సాతానుని బంధకములలో బంధించబడియున్నారు.

నీవు నీ దారిన సంతోషంగా ఉండగా ఒక్కసారిగా నిన్ను భయభ్రాంతులను చేసే ఆలోచనలు ఒక్కసారిగా నిన్ను ముంచెత్తుతాయి. నువ్వేదో తప్పు చేసినందు వలన కాదు. సాతానుడు ఇటువంటి ఆలోచనలు నీలో కలిగించి నిన్ను భయములో బంధించాలని ప్రయత్నిస్తున్నాడు. కాబట్టి వాటిని నీలో ప్రవేశింపనీయకు. భయములచే ఓడించబడకుండా పరి.పౌలుగారు కూడా పోరాడవలసి వచ్చింది. (2కొరింథి 7:5) కాని ఆయన గెలిచాడు. అందుకు పర్యవసానముగా తన పరుగును విశ్వాసము ద్వారా గెలిచాడు. ఎందుకనగా ఆయన మరణ భయమును గెలిచాడు. దానికి మరణమును ఆయన ఆహ్వానించాడు. ఎందుకంటే తన ఇంటికి తను వెళ్ళాలని ఆశించాడు.

మనకు బదులుగా యేసు మరణించినందువలన మనము మరణ భయము అను బంధకముల నుండి విడిపించబడ్డాము. అందువలన మనము జీవముగల దేవుని బిడ్డలముగా ఆయన మనలను ఎక్కడ నిలపి దేవునిపనిని చేయమన్నాడో అది నెరవేర్చుటకు మనకు ధైర్యము కలుగుచున్నది. దేవుని వాక్యమును ధ్యానించుట ద్వారా మనము ఎచ్చట నిలబడ్డామో తెలుసుకొనవలసిన బాధ్యత మనపై ఉన్నది. దేవుని వాక్యమును కలిగియుంటేనే బలమైన విశ్వాసమును అభివృద్ధి చేసుకొన గలము. దేనిమీదనయితే మనము ఎక్కువగా లఘ్నమై యుంటామో అది మన ముగింపును సూచిస్తుంది. భయాందోళ నలతో సరియైన మాటలు పలుకుట మన శోధనలో మనలను విమోచింపలేదు. అందువలన దేవునితో మనము వ్యక్తిగత ఆరాధనలో సమయమును గడిపి ఆయనను స్తుతిస్తూ ఆయన కార్యములో మునిగిపోవాలి.

దేవుడు తన పూర్ణశక్తితో వారిని కాపాడుతాడని వాగ్ధానముతో వాగ్ధాన భూమిలో ప్రవేశించుటకు సంఖ్యా కాండము పద్నాలుగవ అధ్యాయములో సిద్ధముగా ఉన్నారు. కాని ఆ వాగ్ధాన భూమిలో రాక్షసుల వంటివారున్నారని ఆ దేశమును వేగుచూచుటకు పంపబడిన వారిలో పదిమంది భయాందోళనలతో తిరిగి ఇశ్రాయేలు జనాంగము వద్దకు వచ్చారు. అయితే కాలేబు యెహోషువ మాత్రం విశ్వాసముతో దేవుడు మన పక్షమున ఉన్నాడు కనుక ఆ దేశమును సంపాదించుకొనగలమని చెప్పారు. వారిద్దరు దేవుడు వారి యెడల చేసిన ఆశ్చర్యకార్యములను గురించి ధ్యానిస్తూ ఇంతదూరము ఎలా నడిపించారో చెబుతున్నారు. ఆ దేశమును దేవుడు వారికి ఇచ్చియున్నారని చెప్పియున్నాడని నమ్మారు.

ఆత్మలను నీవు చూడలేవు అయినప్పటికి అవి యదార్ధములు. దేవుడు ఆత్మయై యున్నాడు. ఆయన చేసిన వాగ్ధానములను విశ్వాసము ద్వారా మనం పొందవలసి యున్నది. ఈ ప్రజలు దేవుడు ఐగుప్తులో వారియెడల జరిగించిన పది గొప్ప సూచక క్రియలను చూచారు. వాటి ద్వారా నాటి ప్రపంచములో గొప్ప జాతిగా గణతికెక్కారు. అంతేకాక మరి పది అద్భుత క్రియలను అరణ్యములో వారి ప్రయాణములో చూచారు. ఎర్రసముద్రము దాటుట అనేది ప్రపంచములో ఏ మానవుడయినా తన అనుభవములోనికి ఆహ్వానించే గొప్ప అద్భుతము అయినను ఆ దేశములోని ఉన్నత దేహులను గురించిన పదిమంది వేగులవారి సమాచారమును విని ప్రజలు ఏమి చేశారో బైబిలు గ్రంధములో ఇలా వ్రాయబడింది.

# యేసయ్య పలుకులు



రెవ.కె.జోసఫ్

ఈ లోకములో శరీరధారిగా జీవించినప్పుడు యేసయ్య రకరకాల మనుష్యులతోటి మాట్లాడాడు. ఈయన మాటలంటే జనులు పడిచచ్చేవారు. ఆయన నోటి నుండి ఏ మాట వస్తుందా అని జనసమూహములు చెవులు రిక్కించుకొని వినేవారు. యేసుప్రభువును జనసమూహ ములు వెంబడిస్తున్నప్పటికీ ఆయనకు కూడా చాలా అసమ్మతి వర్గం వుండేది. శాస్త్రులు, పరిసయ్యులు, సద్దూకయ్యులు, హేరోదీయులు, నాస్తికులు, హేతువాదులు వీరందరూ యేసుక్రీస్తుకి ఎప్పుడూ అసమ్మతివర్గమే. అంతేకాకుండా ఈయన మాటలలో తప్పులు కనిపెడదామని అహర్నిశలు శ్రమపడ్డారు. అయితే తప్పు కనుక్కోలేకపోయారు. ఎందుకంటే ఆయన మాటలలో జీవముంది. ఆయన మాటలలో శక్తి వుంది. ఆయన మాటలలో సత్యముంది.

ఒకసారి ప్రధానయాజకులు, పరిసయ్యులు ఆయనను పట్టుకొనుటకు కొంతమంది బంట్రోతులను పంపారు. అయితే వారు ఆయనను పట్టుకోకుండా చక్కా తిరిగి వచ్చారు. అప్పుడు ఈ పరిసయ్యులు, ఎందుకు వట్టి చేతులతో వచ్చారని వారిని ప్రశ్నించగా, వారు చెప్పిన జవాబు ఏమిటంటే, యేసు మాట్లాడినట్లు ఎవ్వరునూ, ఎన్నడునూ మాటలాడలేదు అని సమాధానం చెప్పారు (యోహాను 7:46). ఒకసారి యేసుక్రీస్తు తన శిష్యులను చూచి అందరు విడిచిపోయినట్లు మీరునూ విడిచి వెళ్ళుదురా? అని ప్రశ్నించినపుడు సీమోను పేతురు, ప్రభువా! ఎవని వద్దకు వెళ్ళుదుము? నీవే నిత్యజీవపు మాటలుగలవాడివి అని సమాధానమిచ్చాడు.

అంతేగాక యేసుక్రీస్తు మాటలు, శత్రువులు, నమ్మక ద్రోహులపట్ల సైతం ఎంతో సౌమ్యముగా, మృదువుగా వుండేవి. తనను అప్పగించటానికి వచ్చిన యూదా ఇస్కరియోతును చూచి “చెలికాడా” అని సంబోధించాడు. ఆ మాట కపటముతో వచ్చినది కాదు. ఆయన నోట ఏ కపటము లేదు. తనను అప్పగించటానికి వచ్చిన యూదాను చూతీచ, యూదా పొందబోయే మరణాన్ని చూచి యేసుక్రీస్తు హృదయం ద్రవించిపోయి చెలికాడా అని సంబోధించాడు. యేసయ్య మనకు మాదిరి అనుకుంటున్న మనమందరము కూడ మనకు అపకారము చేసిన వారిని క్షమించి వారిని ప్రేమతో ఇలాగే సంబోధించవలసి వుంటుంది.

పాపాత్మురాలైన స్త్రీ తన దగ్గరకు వస్తే ఆమెను “అమ్మా” అని సంబోధించాడు. తను దైవకుమారుడైయుండి పావము చేసిన వారిని శిక్షించే అధికారము వున్నవాడైయుండి కూడ తన మాటలతో ఎంతో మృదుత్వము, వినయము, సౌమ్యము పొందుపరచి మాట్లాడేవాడు. యేసుక్రీస్తుని పోలి నడిచేవారు క్రైస్తవులు. యేసయ్య తనను తాను ఎప్పుడూ తన స్వాధీనములో వుంచుకొనేవాడు. యేసుప్రభువుకు కూడా చాలాసార్లు కోపమొచ్చింది. కోపములో మనుష్యులు వివేకాన్ని కోల్పోతారు. విచక్షణా జ్ఞానం కూడా కోల్పోతారు. ఈ మాట అనవచ్చునా, అనకూడదా అని ఆలోచించకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారు. భార్య, బిడ్డ, అన్నదమ్ములు అని చూడరు. ఆవేశంలో గ్రుడ్డివాళ్ళు అయిపోతారు. భయంకరమైన బూతులు మాట్లాడతారు. ఇరుగు పొరుగు

వారు చెవులు మూసుకొనేటంతగా చెడ్డమాటలు మాట్లాడతారు. అయితే దైవవాక్యము ఏమి చెప్తుందంటే వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూల వచనమునే పలుకుడి గాని దుర్భాష ఏదైనను మీ నోట రానీయకుడి. ఎఫెసీ. 4:29.

మరి యేసుక్రీస్తుకి కోపము వచ్చినప్పుడు ఆయన తన నోట ఏ దుర్భాష కూడా రానీయలేదు. కాబట్టి క్రీస్తును పోలి జీవించవలసిన మనము, మన మాటను ఎంతో భద్రపరచుకోవాలి. ఎందుకంటే ఈ నోటితోనే మనము పరిశుద్ధ దేవుని స్తుతిస్తున్నాము. ఈ నోటితోనే మనలో కొందరు ప్రవచిస్తున్నారు. మరికొందరు దేవదూతల భాషను మాట్లాడుతున్నారు. మరి అదే నోటితో దుర్భాషలు మాటలాడతగునా?

కనుక యేసయ్య మాట ఎంతో మృదువుగా వుండేది. ఆయన మిత్రులనేగాక శత్రువులను కూడా ఎంతో సౌమ్యముగా మృదువుగా పిలిచేవాడు. కనుక క్రైస్తవులమైన మనము కూడా మన మాటను అంత పవిత్రముగా వాడుకోవాలి. మనలో చాలామంది చేసే పొరపాటు ఏమిటంటే మనకు కోపము వచ్చినప్పుడు మనలను మనము నియంత్రించుకోలేము. ఉదాహరణకు బిడ్డలు తప్పు చేసిన వెంటనే మనకు కోపము వస్తుంది. ఎందుకంటే మనము కూడా తప్పులు చేసేవాళ్ళమే. పాపము చేసిన స్త్రీని చూచి పాపులకే కోపము వచ్చింది. యేసుప్రభువుకు రాలేదు. మన బిడ్డలు తప్పు చేసినపుడు మనలో చాలామంది వాళ్ళమీద తమకొచ్చిన కోపమంతా తీరేవరకు వాళ్ళను దండిస్తారు. వాళ్ళు బాగుపడాలని కాదు. భయంకరమైన బూతులు తిడతారు. వాళ్ళు తమ తప్పు తెలుసుకోవాలని మనము శిక్షించాలేగాని, మన కోపము, కసి తీర్చుకోకూడదు. కొంతమంది అయితే వావి వరసలు లేకుండా బిడ్డలను దుర్భాషలాడతారు. ఎంత ఆశ్చర్యమో! యేసయ్య గురించి తెలిసుంటే అలా మాట్లాడరు.

చిన్న ఉదాహరణ. నా స్నేహితుడు ఒకడున్నాడు. వాడికి ఇద్దరు మగపిల్లలు. ముద్దు వచ్చినప్పుడల్లా నాబిడ్డ, నా బంగారుకొండ, నా వరాలమూట అని మురిసిపోతుంటాడు. కోపమొచ్చినప్పుడు ఒరే దున్నపోతా, గాడిద కొడకా, దొంగముం...కొడకా అని అసహ్యమైన మాటలతో బూతులు తిడతాడు. ఆ తిట్లు గమనించండి. అందులో కొడుకును తిట్టుకుంటున్నాడా, తనను తానే తిట్టుకుంటున్నాడా! నమ్మకద్రోహి అయిన యూదాని సైతం చెలికాడా అని పిలిచాడు యేసుప్రభువు. మరి ఆయనను అనుసరిస్తున్నామని చప్పుకునే మన మాట ఎట్లుంది?

కనుక క్రైస్తవులమైన మనము క్రీస్తు ఇంటివారమే అన్న సంగతి గుర్తుంచుకొని ఆ స్థితికి తగినట్లుగా మన మాట వుండాలి. పరిశుద్ధతకు తగినట్లుగా కృతజ్ఞతా వచనమే ఉచ్చరింపవలెను. బూతులైనను, పోకిరి మాటలైననూ, సరసయోక్తులైననూ ఉచ్చరింపకూడదు. ఇవి మనకు తగవు. యేసువలె మనము మాటను సౌమ్యముగాను, మృతు


**ప్రకటన**

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తిగలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు ప్రతినెల రూ. 58/- ల నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**



# మొదటి క్రైస్తవ హతసాక్షులు

రెవ. డా. జోసఫ్ కొడవటికంటి

**ఫిలిప్పు :**

ఫిలిప్పు గలిలయలోని బేత్సయిదాలో జన్మించెను. అతడు ఆసియాలోని అనేక ప్రాంతములకు వెళ్ళి అన్యజనులకు సువార్తను ప్రకటించెను. అతడు ప్రయాణము చేయుచూ ఫ్రుగియలోని హెరపోలిస్ అను పట్టణమునకు వచ్చెను. ఈ పట్టణములోని ప్రజలు భయంకరమైన సర్పారాధన చేయువారు. ఫిలిప్పు వారికి క్రీస్తు సువార్తను ప్రకటించెను. ఈ పట్టణ అధికారులు, సర్పయాజకులు, విగ్రహారాధన ద్వారా తమకు వచ్చుచున్న ధనము పోవుచున్నదని గ్రహించి ఫిలిప్పును కొరడాలతో కొట్టి, చెరసాలలో బంధించి, క్రూరముగా హింసించి సిలువ వేసిరి. అతని స్నేహితుడైన బర్తొలొమయి ఫిలిప్పు మృతదేహమును సిలువ మీద నుండి దింపి, సమాధి చేయుటకు అనుమతి పొందెను. ఇట్లు క్రీ.శ. 54లో అపొస్తలుడైన ఫిలిప్పు క్రీస్తు కొరకు హతసాక్షి మరణం పొందెను.

**మత్తయి :**

అపొస్తలుడైన మత్తయి గలిలయలోని నజరేతులో జన్మించెను. ఇతడు కపెర్నహూములో పన్నులు వసూలు చేయువాడుగా జీవించెను. యేసు తన శిష్యుడుగా ఉండుటకు అతనిని పిలువగా మత్తయి సమస్తమును వదిలిపెట్టి ఆయనను వెంబడించెను. క్రీస్తు పరమునకు ఆరోహణుడైన తరువాత దాదాపు తొమ్మిది సంవత్సరముల వరకు అతడు యూదయలో సువార్తను ప్రకటించెను. యూదయను విడచి, అన్యజనులకు సువార్త ప్రకటించుటకు వెళ్ళక మునుపే యూదుల కొరకు హెబ్రీ భాషయందు మత్తయి సువార్తను రచించెను. తదుపరి మత్తయి జీవితమును గూర్చిగాని, అతడు ఎప్పుడు, ఎక్కడ, ఏ విధంగా మరణించాడని గాని ఏమి తెలియదు. కొన్ని ప్రాచీన కథలనుబట్టి చూచినట్లయితే అతడు ఇతియో పియాకు వెళ్ళి, కందాకే రాణివద్ద (అపొ.కార్య. 8:27) పనిచేసి, అక్కడే హతసాక్షియైనాడని తెలియుచున్నది. మరికొన్ని రచనలు అతడు ఇనుప మేకులతో భూమిలో గ్రుచ్చబడినాడని, ఇతియోపియాలోని నాదబ అను పట్టణములో క్రీ.శ. 60లో బల్లెముతో పొడవబడి శిరచ్ఛేదము చేయబడినాడని తెలుపుచున్నది.

**చిన్నయాకోబు :**

యోహాను సోదరుడైన యాకోబు, క్రీస్తు శిష్యవర్గములో పెద్దవాడుగా పరిగణింపబడగా ఈ యాకోబు చిన్నవాడుగా పరిగణింపబడెను. ఈయన ప్రభువైన యేసు యొక్క సహోదరుడు, యాకోబు పత్రిక గ్రంథకర్త కూడా. క్రీస్తు ఆరోహణుడైన తరువాత అతడు యెరూషలేము సంఘమునకు అధ్యక్షుడయ్యెనని తెలియుచున్నది (అపొ.కార్య. 12:17; 15:13-29; 21:18-24). “రక్షణ పొందుటకు కేవలము క్రీస్తునందలి విశ్వాసము మాత్రమే చాలును, మంచి క్రియలు అసలు చేయనవసరము లేదు” అను ఒక తప్పుడు బోధ ఆనాడు ప్రచారములో ఉండెను. ఆ బోధను ఖండించుచూ యాకోబు విశ్వాసులందరి ఉపయోగార్థమై ఒక సార్వత్రిక పత్రిక వ్రాసెను.

యాకోబు క్రీ.శ. 66లో మరణించినాడని నమ్మినను, ఖచ్చితమైన కాలము, మరణించిన విధానమును గూర్చి తెలియదు. యూదుల చరిత్రకారుడైన ప్లేవియస్ జోసెఫస్ చెప్పిన ప్రకారము ప్రధాన యాజకుడైన అననీయ ఆజ్ఞ ప్రకారము చిన్నయాకోబును రాళ్ళు రువ్వి చంపిరి. కాని

తొలి క్రైస్తవ చరిత్రకారుడైన హెజిసిప్పస్ మూడవ శతాబ్దపు క్రైస్తవ చరిత్రకారుడైన యూసెబియస్‌లు ఉదహరించినట్లు చిన్నయాకోబు దేవాలయ శిఖరము నుండి క్రిందకు త్రోసివేయబడెననియు, కాని దాని ప్రాకారముపై నుండి నందు వలన అతడు చనిపోలేదనియు, అతనిని దుడ్డు కఱ్ఱలతో నలుగగొట్టి చంపిరనియు తెలియుచున్నది.

**అంద్రెయ :**

అంద్రెయ పేతురు సహోదరుడు (మత్తయి 4:18). ఇతడు పెక్కు ఆసియా దేశములకు సువార్త ప్రకటించినాడని చరిత్ర చెప్పుచున్నది. ఎడెస్సా నగరములో క్రీస్తు సువార్తను ప్రకటించుచుండగా, ఆ పట్టణ గవర్నరు అక్కడున్న విగ్రహా రాధనకు భిన్నముగా బోధించినటో అతనిని చంపివేతునని బెదిరించెను. అయినను అంద్రెయ బహు ధైర్యముగా సువార్తను బోధించుచుండెను. అందుచే సమాన పొడవుగల రెండు కొయ్యలతో చేయబడి, వాటి చివరి భాగములు భూమిలో నాటబడిన ఆకారము గల సిలువపై అతనిని చంపవలసినదిగా శిక్ష విధింపబడెను. ఆ సిలువపై అతడు మేకులతో కొట్టబడలేదు గాని త్రాళ్ళతో కొట్టబడి, తుదకు నెమ్మదిగా మరణించి హతసాక్షియాయెను. అప్పటి నుండి ఆకారముగల సిలువ పరిశుద్ధమైన అంద్రెయ సిలువగా ప్రసిద్ధి చెందెను.

తన కొరకు సిద్ధము చేయబడిన సిలువను చూచి అంద్రెయ ఏ మాత్రమును భయపడలేదు. అతని ముఖకవళికలు మారలేదు, మనస్సు చలించలేదు. అతడు బిగ్గరగా **"ఓ సిలువా, నీకు సుస్వాగతము, సంపూర్ణ మనస్సుతో, సంతోషముగా, నీయొద్దకు వచ్చుచున్నాను. నిన్ను ప్రేమించుచున్నాను. నీ మీద మరణించుటకు సిద్ధముగా ఉన్నానని చెప్పి"** అంద్రెయ మూడు దినములు ఆ సిలువ మీద వ్రేలాడుచూ, భయంకరమైన బాధ, హింసను అనుభవించెను. అయినను సిలువ శ్రమను అనుభవించు వారిలో కొందరు ఆ మాటలను నమ్మి క్రీస్తును విశ్వసించిరి. అచ్చట చేరిన ప్రజలలో కొందరు అంద్రెయను విడిచి పెట్టమని కోరగా, అధికారి సమ్మతించెను గాని చివరి త్రాడు విప్పుచుండగా అంద్రెయ అప్పటికే మరణించి క్రిందపడి పోయెను. ఇట్లు అంద్రెయ సిలువ వీరుడుగా తాను ప్రేమించిన క్రీస్తు కొరకు హతసాక్షియాయెను.

**మత్తీయ :**

మత్తీయ గురించి విపులముగా తెలియదు కాని ఇస్కరియోతు యూదా స్థానములో అపోస్తలుడుగా ఎన్నిక చేయబడినవాడు. ఇతడు యెరూషలేములో రాళ్ళతో కొట్టబడి తరువాత శిరచ్ఛేదనము చేయబడెనని తెలియు చున్నది.

**మార్కు :**

క్రొత్త నిబంధనలో వ్రాయబడినది తప్ప మార్కును గురించి మరేమియు తెలియదు. 2 తిమోతి 4ః11లో పౌలు అతనిని గురించి చెప్పినది తప్ప మరి యెక్కడా కనిపించదు. అతని మరణమును గూర్చి చరిత్ర చెప్పు చున్నది. సెరాపిస్ అను దేవతకు భక్తితో చేయుచున్న పండుగను గూర్చి మార్కు వ్యతిరేఖముగా మాట్లాడిన అలెగ్జాంద్రియ ప్రజలు అతనిని హింసించి, ముక్కలు ముక్కలగునట్లు ఈడ్చి చంపిరని తెలియుచున్నది.

**పేతురు :**

క్రీస్తు కొరకు హతసాక్షియైన మరియొక అపొస్తలుడు సీమోను పేతురు. ఇతడు గలిలయలోని బెత్సయిదా వాడును, జాలరియైన యోహాను కుమారుడు. యేసు అతనికి 'కేఫా' అను పేరు పెట్టెను. సిరియా భాషలో 'కేఫా' అనగా 'రాయి' అని అర్థము. ఈ పేరు అతని స్థిరమైన విశ్వాసమును సూచించుచున్నది. కాని ఒక సమయములో అతడు బలహీనుడై తన ప్రభువును గూర్చి బొంకెను. తదుపరి పశ్చాత్తాపము పొంది క్రీస్తు కొరకు నమ్మకమైన సాక్షిగా నిలిచెను.

అపొస్తలుడైన పేతురు యొక్క త్యాగమును గూర్చి తొలి క్రైస్తవ చరిత్రకారుడైన హెజిసిప్పన్ నుండి లభించినదే మనకున్న సమాచారము. క్రీస్తు యొక్క అద్భుత దర్శనము ఆ వర్ణనలో చేర్చబడినది. పేతురు ముసలివాడైనప్పుడు, నీరో చక్రవర్తి అతనిని చంపుటకు ఒక ఉపాయము పన్నెను (యోహాను 21:18). ఇది వినిన శిష్యులు రోమా పట్టణము

విడిచి పారిపొమ్మని అతనిని ప్రాధేయపడిరి. చాలా వాదము జరిగిన తరువాత అతడు బయలుదేరెను.

కాని అతడు పట్టణ ద్వారము వద్దకు వెళ్ళెనో లేదో క్రీస్తు అతని వైపు నడిచి వచ్చుచున్నట్లు కనిపించెను. పేతురు సాష్టాంగపడి, ప్రభువా, నీవెక్కడికి వెళ్ళుచున్నావు? అని అడిగెను. అందుకు ప్రభువైన క్రీస్తు నేను మరలా సిలువ వేయబడుటకు వచ్చితినని సమాధానమిచ్చెను. దీని ద్వారా అతడు ఎట్టి మరణము పొంది ఆయనను మహిమ పరచవలెనో తెలిసికొని, యేసు తనతో చెప్పిన మాట ప్రకారము తాను మరణము పొంద వలసిన సమయమిదే అని గ్రహించెను (యోహాను 21:19).

కనుక పట్టణమునకు అతడు తిరిగి వెళ్ళి బంధింప బడెను. తన విశ్వాసమునకై చంపబడు స్థలమునకు అతడు తీసికొని రాబడినప్పుడు, తన ప్రభువు సిలువ వేయబడిన రీతిగ సిలువ వేయబడుటకు తాను అర్హుడను కాదని, కనుక తనను తల క్రిందులుగ సిలువవేయుడని వారిని కోరెను. ఆ ప్రకారమే తల క్రిందులుగ పేతురు సిలువ వేయబడెను.

**పౌలు :**

క్రీ.శ. 61లో అపొస్తలుడైన పౌలును రోమా చెరసాలలో బంధించిరి. అక్కడ నుండియే అతడు ఎఫెసు, ఫిలిప్పీ, కొలొస్సీ సంఘములకు పత్రికలు వ్రాసెను. అతడు సుమారు మూడు సంవత్సరములు చెఱసాలలో ఉండి క్రీ.శ.64లో విడుదల పొందెను. అదే సంవత్సరము మే నెలలో రోము పట్టణము దగ్ధమైనది (అపొ.కార్య.28:30). కొద్ది స్వేచ్ఛ లభించగానే పౌలు పశ్చిమ, తూర్పు ఐరోపాలను, ఆసియా ప్రాంతమును దర్శించెను. అప్పుడే తిమోతికి మొదటి పత్రికను, తీతుకు ఒక పత్రికను వ్రాసెను.

రోము పట్టణము తగులబెట్టినాడని మొదటి నీరో నిదింపబడెను. గనుక తన మీదకు వచ్చిన నిందను తొలగించుకొనుటకు నీరో క్రైస్తవులను నిందించెను. తత్ఫలితముగా వారి యెడల భయంకరమైన హింసలు ప్రారంభమైనవి. ఆ సమయములో పౌలును పట్టుకొని మరల రెండవసారి రోమా చెరసాలలో బంధించిరి. బహుశా అప్పుడే పౌలు తిమోతికి తన రెండవ ఉత్తరము వ్రాసెను. అదే అతని చివరి పత్రిక.

అతని కాలములోనే చక్రవర్తికి వ్యతిరేకముగా నేరము చేసిన దోషియని తీర్పు చెప్పి పౌలుకు మరణశిక్ష విధించి శిరచ్ఛేదము చేసిరి. అది క్రీ.శ. 66 అనగా యెరూషలేము నాశనమగుటకు కేవలము నాలుగు సంవత్సరములకు ముందు జరిగెను. ఈ విధముగా అపొస్తలుడైన పౌలు తాను నమ్మిన క్రీస్తు కొరకు మరణము వరకు నమ్మకముగా ఉండి హతసాక్షి మరణము పొందెను.

**యూదా :**

క్రీస్తు కొరకు హతసాక్షియైన మరియొక అపొస్తలుడు యాకోబు సహోదరుడైన యూదా. ఇతడు మెసపొటొమియాలోని పురాతన నగరమైన ఎడెస్సాలో క్రీ.శ.72లో సిలువ వేయబడెను.

**బర్తొలొమయి :**

ఇతడు అనేక దేశములలో సువార్త ప్రకటించినాడని చరిత్ర తెలియజేయుచున్నది. మత్తయి సువార్త హిందూ దేశపు భాషలోనికి తర్జుమా చేసి దానిని ఆ దేశములో బోధించుచుండగా విగ్రహారాధికులైన అన్యులు కోపగించి బర్తొలొమయిని సిలువ వేసిరి.

**తోమా :**

ఇతనిని సిరియా భాషలో తోమా అనియు, గ్రీకు భాషలో దిదుమ అనియు పిలుతురు. తోమా పర్షియా, పార్థియా, హిందూ దేశములలో సువార్త ప్రకటించెను. హిందూ దేశములోని కాలమినాలో కోపోద్రికులైన అన్యులు బల్లెములతో పొడిచి, హింసించి, కొలిమి మంటలలోనికి విసరగా తోమా తన ప్రాణము విడిచెను.

**లూకా :**

లూకా అన్యుడు, గ్రీసు దేశస్థుడై యుండవచ్చును. అతడు ఎప్పుడు, ఏ విధముగా క్రైస్తవుడైనది తెలియుదు. బహుశా అతడు త్రోయలో వైద్యుడై యుండవచ్చును. పౌలు ద్వారా

క్రైస్తవ్యమును స్వీకరించి, అప్పటి నుండి త్రోయవద్ద అతడు పౌలు గుంపునందు చేరి వారితో ప్రయాణము చేసెను. అపొ.కార్య.16:8-10లో గమనించుము. త్రోయలో లూకా తన వంశములో 'వారు' అను ప్రదము నుండి 'మనము' అను పదమునకు వెళ్ళెను. అంతట వారు ముసియను దాటిపోయి త్రోయకు వచ్చిరి. అప్పుడు మాసిదోనియ దేశస్థుడొకడు నిలిచి నీవు మాసిదోనియకు వచ్చి మాకు సహాయము చేయుమని తనను వేడుకొనుచున్నట్టు రాత్రివేళ పౌలునకు దర్శనము కలిగెను. అతనికి ఆ దర్శనము కలిగినప్పుడు వారికి సువార్త ప్రకటించుటకు దేవుడు మమ్మును పిలిచియున్నాడని మేము నిశ్చయించుకొని వెంటనే మాసిదోనియకు బయలుదేరుటకు యత్నము చేసితిమి". లూకా పౌలుతో ఫిలిప్పీ వెళ్ళెను. కాని అతనితో పాటు చెఱసాలలో ఉంచబడలేదు మరియు పౌలు విడుదలైన తరువాత అతనితో ప్రయాణము చేయలేదు. లూకా ఫిలిప్పీని తన నివాసముగా చేసికొని అక్కడ కొంతకాలము ఉండెను. ఏడు సంవత్సరముల తరువాత పౌలు పిలిప్పీని దర్శించి మరలా లూకాను కలిసికొనెను (అపొ.కార్య.20:5,6). అప్పటి నుండి అతడు యెరూషలేమునకు వెళ్ళు వరకు పౌలుతో కలిసి ప్రయాణము చేసెను (అపొ.కార్య.20:65; 21:18). పౌలు యెరూషలేములోను మరియు కైసరయ చెరసాలలో బంధింపబడినప్పుడు లూకా మరియొకసారి కనిపించకుండ వెళ్ళెను. పౌలు మరలా రోము బయలుదేరుచున్నప్పుడు మాత్రమే లూకా కనిపించెను (అపొ.కార్య.27:1). పౌలు మొదట ఖైదులో ఉన్నప్పుడు మాత్రమే లూకా కూడా అతనితో చెరసాలలో ఉంచబడెను (ఫిలే.1:24; కొలస్సీ.4:14). అనేకమంది బైబిలు పండితులు లూకా పౌలుతో ఉన్న ఈ కాలములోనే తన సువార్తను అపొస్తలుల కార్యముల గ్రంథమును వ్రాసినాడని నమ్ముచున్నారు.

పౌలు రెండవసారి ఖైదులో ఉంచబడినప్పుడు లూకా పౌలుతో లేక, పౌలుకు దగ్గరగా ఉన్నట్టు కనిపించుచున్నది. ఎందుచేతననగా పౌలు తన విశ్వాసమునకై చంపబడుటకు ముందు అతడు తిమోతికి ఇట్లు వ్రాసెను. "లూకా మాత్రమే నా యొద్ద ఉన్నాడు" (2తిమో.4:11). పౌలుతో కలిసి సువార్తను ప్రకటించిన విధముగానే లూకా పౌలు మరణించిన తరువాత కూడా సువార్తను ప్రకటించుచునే ఉండెను.

అయితే లూకా ఎప్పుడు, ఏ విధముగా చనిపోయెనను నది స్పష్టముగా తెలియదు. ఒక పురాతననాధారమునుబట్టి ఏ విధమైన ఆటంకము లేకుండా లూకా ప్రభువును సేవించెను. అతనికి భార్యగాని పిల్లలుగాని లేరు. ఎనుబది నాలుగు సంవత్సరముల వయస్సులో బొయాషియాలో పరిశుద్ధాత్మ పూర్ణుడై శాశ్వతముగా నిద్రించినాడని తెలియు చున్నది. మరియొక తొలి ఆధారము సువార్తను ప్రకటించుచు అతడు గ్రీకు దేశము వెళ్ళగా అచ్చట ఏథెన్సు నగరములో ఒక ఒలీవ చెట్టుకు వ్రేలాడదీయబడుట వలన క్రీ.శ. 93లో హతసాక్షియైనాడని చెప్పియున్నది.

**యోహాను :**

ప్రకటన గ్రంథములోని ఎఫెసు, స్ముర్న, పెర్గము, తయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ, లవొదికయ అను ఏడు సంఘములను స్థాపించి కీర్తి గడించిన అపొస్తలుడైన యోహాను యాకోబునకు సహోదరుడు. ఇతనిని ఎఫెసులో బంధించి రోమునకు తీసుకొని వెళ్ళి అక్కడ సలసల కాగుచున్న నూనె పాత్రలోనికి విసిరివేసిరిగాని అవి అతనికి ఏ హానియు చేయలేదని చెప్పబడినది. ఫలితముగా అతడు విడిపింపబడి, చక్రవర్తి డొమిషియన్ ఆజ్ఞచే పత్మాసు ద్వీపమునకు ఖైదీగా పంపబడగా అతడక్కడ ప్రకటన గ్రంథమును వ్రాసెను. పత్మసు నుండి విడుదల పొందిన తరువాత అతడు ఎఫెసునకు తిరిగి వచ్చి, అక్కడ క్రీ.శ.98లో మరణించెను. క్రూర మరణమును తప్పించుకొనిన అపొస్తలుడు ఇతడు ఒక్కడే.

హింసలు కొనసాగుచున్నను, క్రూర మరణములు సంభవించుచున్నను రక్షింపబడిన వారినందరిని ప్రభువు తన సంఘమునకు చేర్చుచుండెను. సంఘము అపొస్తలుల సిద్ధాంతములలో లోతుగా వ్రేళ్ళూని, పరిశుద్ధుల రక్తముతో బాగుగా తడుపబడి, తనకు సంభవింపనైయున్న క్రూర హింసలకు సిద్ధపడియున్నది.

# పరిశుద్ధత

శ్రీమతి మెర్సి ఇశ్రాయేలు, నెల్లూరు.

నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులుగా నుండవలెను లేవి 11:45, 19:2. దేవుడు పరిశుద్ధుడు. మనము పరిశుద్ధులుగా వుండాలని ఆయన కోరుతున్నాడు. ఆయన యెంతో పరిశుద్ధుడు. మనము పాపములోనే జన్మించిన వారము. మనము పాపము లేని వారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము 1 యోహాను 1:8.

మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని.... దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి... ఆయన రక్తము వలన మనకు విమోచనము. మన అపరాధములకు క్షమాపణ కలిగియున్నది. ఎఫెసి 1:6,7. ఆయన మనలను పరిశుద్ధులముగా వుండవలెనని కోరుచున్నాడు గనుక మన పాపములను మనము ఒప్పు కొనిన యెడల... క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును 1 యోహాను 1:9. ఎంత పాపము చేసిన వారమైనా మనలను పరిశుద్ధులుగా తీర్చువాడు ఆయనే. ఆయన సిలువరక్తములో కడుగబడినపుడు పరిశుద్ధులముగా వుండగలము. కాని చాల సార్లు మరల మరల పాపములో పడిపోవుటు మానవ బలహీనత. కాని దేవుడు మహా పరిశుద్ధుడు. యెషయా చూచిన దర్శనములో ఆయన అత్యున్నత సింహాసము మీద ఆసీనుడై యున్నాడు. ఆయనకు పైగా సెరాపులు నిలిచి యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేస్తూవున్నారు యెష 6:1-3. ప్రభు యేసు రక్తము మనలను కూడ అంత పరిశుద్ధులుగా చేస్తుంది.

నేనుండ స్థలములో మీరును వుండులాగున మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను (యోహా 14:3) అని యేసు ప్రభువు చెప్పాడు. ఆయనతో కూడ వుండాలంటే మనము అంత పరిశుద్ధులముగానే వుండాలి కదా!

యెహోవా గుడారములో అతిథిగా వుండతగిన వాడు, ఆయన పరిశుద్ధ పర్వతము మీద నివసింప దగిన వాడు యదార్థమైన ప్రవర్తన గలిగి నీతిననుసరించుచు, హృదయ పూర్వకముగా నిజము పలుకు వాడే అట్టివాడు నాలుకతో కొండెము లాడడు, తన చెలికానికి కీడు చేయడు, తన పొరుగు వాని మీద నిందమోపడు (కీర్త 15).

ఆయన పరిశుద్ధ స్థలములో నివసింపదగిన వాడు వ్యర్థమైన దాని యందు మనస్సు పెట్టక, కపటముగా ప్రమాణము చేయక నిర్దోషమైన చేతులు శుద్ధమైన హృదయమును కలిగియుండు వాడే... నీ సన్నిధిని వెదకు వారు అట్టి వారే! కీర్త 24.

అందుకే మనం పరిశుద్ధముగా వుండాలంటే కపటము, వేషదారణ, కోపము, సణుగుడు, ద్వేషము, పగ, కక్ష యిలాటివి కూడ మనలో లేకుండా చూచుకోవలసిన అవసరం. నరహత్య, దొంగతనము, దోపిడీల వంటి పాపములు చేయక పోయినా యిలాటి చిన్నవి సాధారణంగా చేసేస్తాము. అందుకే మనలో పరిశుద్ధత లోపిస్తుంది. హృదయం పరిశుద్ధంగా వుంటేనే కదా దేవుని చూడగలము మత్త 5:8. పరిశుద్ధత లేకుండ ఎవడును దేవుని చూడ లేడు హెబ్రి 12:14.

పరిశుద్ధంగా వుండాలంటే నిత్యము దేవుని సన్నిధిలో గడపాలి. దావీదు ఒక వరం కోరాడు. అది యేమిటంటే ఆయన ప్రసన్నత చూడ్డానిక ఆయనకు

ధ్యానించడానికి జీవిత కాలమంత ఆయన ఆలయములో వుండాలనే వరం కోరాడు. నిత్యము ఆయన సన్నిధిలో వుంటేనే ఆయనను ధ్యానిస్తూ వుంటేనే ఆయన ప్రసన్నతనూ, పరిశుద్ధతను చూడగలము. హృదయ శుద్ధ గలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు మత్త 5:8.


ఎలాగో నిత్యము ఆయన ఆలయంలో వుండాలంటే వీలు కాదు కదా! కాని మీ దేహము పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా 1 కొరింథి 6:10 లో వుంది. అంతే కాదు మనము జీవము గల దేవుని ఆలయమై యున్నాము 2 కొరింథి 6:18 లో వుంది. అందుకే మన దేహమనే దేవాలయంలోనే నిత్యము ఆయనను ధ్యానించుట నేర్చుకోవలసి వుంది. నీవు నీ గది లోనికి వెళ్ళి తలుపు వేసి రహస్యమందు చూచుచున్న నీ పరలోకపు తండ్రికి ప్రార్థించాలని మత్త 6:6 లో వుంది. మన హృదయమనే గదిలోనికి వెళ్ళి కొంతసేపు ఇహలోక విషయాలన్ని అవతల పెట్టి మన ధ్యానం దేవుని వైపు మళ్ళిస్తే ఆయన ప్రసన్నతను చూడగలము. ఎంతో సమయం యిహ లోక విషయాల కొరకు వాడుకొంటున్నాము కొంతసేపైనా ఆ తలుపు వేసి పరలోకపు తండ్రితో కలిసి వుంటే ఆ పరిశుద్ధతను నిలుపుకోగలము. దావీదు అయితే జీవిత కాలమంత అక్కడే వుండాలని వరం కోరుతున్నాడు. ఆయన సన్నిదిలో నిత్యము మనలను మనము శుద్ధి చేసికొంటు మన హృదయంలో దేవుని ప్రతిష్టించుకొని వుండ వలసివుంది. దావీదు దేవా నన్ను పరిశోధించి పరిశీలించి నీ కాయున కరమైన మార్గము నాయందున్నదమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపింపుము అంటు వేడుకొంటున్నాడు కీర్త 139:23,24. ఇక మనమెంత? అందుకే ఆయన పరిశుద్ధ రక్తంలో కడుగబడి పరిశుద్ధ పరచబడి రక్షణనొందిన మనం ప్రతి నిత్యము పరిశుద్ధతను కాపాడుకొనుటకు ఆయన సన్నిధిలో గడుపునట్లు పరిశుద్ధాత్మ దేవుడు మనలనందరిని నడిపించును గాక!

“కాగా మీరు విధేయులైన పిల్లలై మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారం సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి.” 1 పేతురు 1:16.



ప్రియ పాఠకులారా!

ఈ లోకములో మీకు శ్రమ కలుగును అన్నాడు యేసుప్రభువు. అంటే విశ్వాస జీవితంలో ఇరుకులు, ఇబ్బందులు ఉండవని కాదు ఉంటాయి. అయితే వాటిని ఒకరినొకరము చెప్పుకోవాలి. దేవుని పాదసన్నిధిలో విన్నవించాలి. దేవుని శక్తిచేత విడిపించబడాలి. హృదయమంతటితో దేవుని కొనియాడాలి. ఈలాగు దేవుని సన్నిధిని అనుభవిస్తూ యాథార్ధ హృదయముతో మనమందరము ప్రభువు రాకడ వరకు సమైఖ్యతతో సిద్ధపాటు కలిగి నిరీక్షించాలి. కాబట్టి మీ మీ సమస్యలను మాకు కూడా తెలియజేసినచో మేము మీ కొరకు ప్రార్థిస్తాము.



# అక్షరయజ్ఞం



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | ★ | 3 | ★ | 4 | 5 | 6 |
| 7 | | ★ | 8 | | 9 | ★ | 10 | |
| ★ | 11 | 12 | | ★ | 13 | 14 | | ★ |
| 15 | ★ | | ★ | 16 | ★ | | ★ | 17 |
| 18 | | | | ★ | 19 | | | |
| | ★ | | ★ | 20 | ★ | | ★ | |
| ★ | 21 | | 22 | ★ | 23 | 24 | | ★ |
| 25 | | ★ | 26 | 27 | | ★ | 28 | 29 |
| 30 | | | ★ | | ★ | 31 | | |

**అడ్డం :**

1. యూదత్వ్య ప్రాయుండి (3)
4. ........(3)అనగా ఏపోదులో చతుర భాగం (ద్రవాల కొల ప్రమాణము) నిర్గమ కాండము
7. కొందరు ఆయన (యేసు)ను......(2) చేతులతో కొట్టి క్రీస్తూ నిన్ను కొట్టిన వాడెవడో ప్రవచింపుమనిరి.
8. ప్రముఖ సువార్త గాయకుడు జాన్ బిల్కోరియా ఇంటి పేరు(3)
10. అడ్డ పెట్టినా, నిలువు పెట్టినా ఒకటే (3)
11. .....(3) నందుండి నేను యెహోవాకు మొఱ్ఱ పెట్టితిని.
13. ఇశ్రాయేలు వంశంలో నఫ్తాలి గోత్రంలో ఏనాను కుమారుడు(3) (సంఖ్యా కాండము) తారుమారు.
16. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలో వినపడ్డ రాగము (1)
18. రాజగు బెల్షస్సరు నగరు గోడ పూతమీద మానవ హస్తపు వ్రేళ్ళు వ్రాసిన లిపిని మొదటి భాగం (4) తారుమారు.
19. ఆపో. పౌలుకు ఈ కంచరి వాడు చాల కీడు చేసెను (4)
20. హెబ్రీ అక్షరాలలో 20వది (1) (రా.కి.)
21. యేసు శిష్యులలో మొదటి నలుగురి వృత్తి (3) కాని మధ్యలో 'ట' వచ్చి చేరింది.
23. క్రీస్తు యేసునందు పౌలుకు జత పనివాడు (3) అటునుండి
25. ఈ చెట్టు ద్వారా యెహోవా యోనాకు గుణపాఠం నేర్పాడు (2).
26. పౌలును ప్రవక్తలలో మన్నాసా అను.......(3) పుట్టెను.
28. బెన్యామీను ఐదవ కుమారుడు (2)
30. నా కుమారుడా, పర......(3) స్త్రీల కౌగలించుకొందువు (సమము నారి)
31. సితారాను, పిల్లనగ్రోవిని వాడుకచేయు వారందరికిని మూలపురుషుడు (3)

**నిలువు :**

శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. రిశ్పా ఇతని ఉపపత్ని (యూదత్వ్యలేదు) 2 సమూ. (2)క్రింది నుండి పైకి
2. ఆయన చేతనియు.....(3)వారిని తీసికొని పోయి... ఆశీర్వదించెను.
3. నీవు యౌవనేళ్ళల నుండి "పారిపొమ్ము"(2)సొమ్ము పోగా మిగిలినది క్రింది నుండి పైకి
5. కిలాయీ ఎష్కోలునకు తంత్రీభైన.....(3) కొనెను.(తారుమారు) 1దిన.వృ
6. చేత పట్టుకొనవద్దు.....(2) చూడవద్దు, ముట్టవద్దు అను విధులకు మీరు లోబడనేల
8. కేఫా అను మాటకు........(2) అర్థము.
9. యేసు జనన వార్త విన్న హేరోదు 'కలవరము'లో లవము లేదు.
12. సమూయేలు పెట్టిన 'సహాయపు రాయి' అని అర్థమిచ్చు పేరు (5) తారుమారు.
14. గెరారు రాజైన ఇతడు (5) శారాను తన ఇంట చేర్చుకొనెను. (పేరులో చిన్న మెలిక పడింది).
15. హెబ్రీ అక్షరాలలో 14వది. (3) రా.కి.
17. ఫెలిక్సుకు యూదురాలైన భార్య (3) తారుమారు.
21. .....(3)యుండు ధాయకు పోక నీ మార్గము దానికి దూరముగా...
22. దెలీలా ఫిలిష్తీయులలో చివరి ప్రయత్నంగా ఈ.....(2) కి రండి అని పిలిచినది. (క్రింది నుండి పైకి).
23. సహోదరుల ఐక్యత.....(2) మీద పోయబడి..'త' తలపై ల ఎక్కింది
24. ఈ సముద్రమును లవణ సముద్రమని అంటారు (3) యెహోషువ
25. ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము (2) వాక్యము.
27. యేసుకు పూర్వీకులలో ఒకడు (2) ఆదాము నుండి యోసేపు వరకు
29. పేతురు - వాక్యమును దీనితో పోల్చాడు (2)

**గమనిక :** మీ సమాధానాలు లెటర్ ద్వారా కాని, ఫోన్ ద్వారా కాని మాకు తెలియజేయండి. ఫోను ద్వారా సమాధానాలు తెలియజేసిన వారు ఖచ్చితంగా లెటర్ ద్వారా సమాధానాలు పంపాలి. మీ సమాధానాలు పంపడానికి చివరి తేది - 25-5-2014. మా సెల్ నెం. 9704255416, 8297715298. **(ఈ పోటీలో గెలుపొందినవారికి రూ. 25/- నగదు బహుమతి, ఎక్కువమంది విజేతలయితే లక్కీ డిప్ ద్వారా నిర్ణయించబడును.)**

**మా చిరునామా :**

**బైబిల్ క్విజ్, ఎడిటర్, పరిశుద్ధత, పోస్ట్‌బాక్స్ నెం. 28, ఒంగోలు - 523 001**

1) జ్యేష్ఠులను వదలి చిన్నవారిని దేవుడు ఏర్పరచుకొనిన వారెవరు? మీకు తెలిసినన్ని పేర్లు వ్రాయండి. ఎక్కువ వ్రాసిన వారికి బహుమతి.

2) అపొస్తలుల కార్యములు 1 నుండి 3 అధ్యాయములు చదివి క్రింద గళ్ళలో దాగివున్న వాక్యమును కనుగొనండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రు | న | కి | తి | వా | శు | త్రై |
| ద్ధా | రి | నిం | అ | ఖా | త్మ | చి |
| డి | క్తి | రి | అం | తి | వా | ష |
| ష్ల | న్య | కో | మ | తో | లా | న |
| ఆ | ట | లి | తో | H | పా | త్మ |
| శ | గ్ర | ల | H | గి | ది | హి |
| డ | H | క్ | ల | మా | రి | ద |

3)

1. బైబుల్లో హిజ్కియా సేవకులు రచించినవి ఏవి?
2. మా ఆయుష్కాలము 70 సంIIలు, అధిక బలమున్న యెడల 80 సంIIలు అని ఎవరు వ్రాశారు?
3. నేడు అనబడు సమయముండగానే ప్రతిదినము ఒకనికొకడు బుద్ధి చెప్పుకొనుడి
4. శోధింపబడి, శ్రమపడెను గనుక శోధింపబడు వారికి సహాయము చేయగలవాడైయున్నాడు.
5. ఇంత గొప్ప రక్షణ మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఎలాగు తప్పించుకొందుము?
6. సహాయము కొరకు ధైర్యముతో కృపాసనము యొద్దకు చేరుదము.
7. నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును, నిశ్చయ ముగా నిన్ను విస్తరింపజేయుదును.

## గమనిక

అక్షరయజ్ఞం పోటీలో పాల్గొనుచున్న ప్రియులకు మనవి. గత నెల అక్షరయజ్ఞం క్విజ్ పోటీకి ఎవరూ జవాబులు పంపనందువలన తిరిగి ఈ నెలలో కూడా ప్రచురించుచున్నాము. అంతేకాక ఈ నెలలో క్రొత్తగా ఇంకొక పజిల్‌ని కూడా ప్రవేశపెడుతున్నాము. ఈ పజిల్స్ ద్వారా మీరు బైబిలు పరిశోధించి జవాబులు వ్రాయడం ద్వారా మీరు బైబిలు జ్ఞానం పెంచుకోవాలన్నది మా ఉద్దేశ్యం. గత నెలలో ఎవరూ జవాబులు పంపనందున, ఈ నెలలో రెండు పజిల్స్‌కి జవాబులు పంపించినచో 50 రూపాయలు బహుమతిగా పంపించబడును.

ఫోన్‌లో జవాబులు చెప్పేవారు ఖచ్చితంగా జాబు కూడా వ్రాయలని పోయినసారి పత్రికలో ప్రకటించాము. ఫోన్‌లో కూడా చెప్పాము. ఫోన్‌లో చెప్తే మీ పేరు ముందుగా నమోదు చేసుకుంటాము కాని, అక్షరయజ్ఞంలో ఉన్న పజిల్స్ అన్నీ కరెక్ట్‌గా వ్రాసి పంపాలి. అప్పుడే ప్రైజ్ ఇవ్వబడుతుంది. ఈ నెలలో ఇద్దరు ఫోన్‌లో చెప్పారు కానీ లెటర్‌లో జవాబులు వ్రాయలేదు. ఒక్క అక్షరయజ్ఞం ఫోన్‌లో చెప్తే సరిపోదు. మిగతా పజిల్స్ కూడా కరెక్టుగా వ్రాయాలి.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

విద్యను అమ్ముతున్న కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

**కృపాదానంగారి వీధి, క్లౌపేట, 6వ లైను, ఒంగోలు**

పేద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి. I.E.R.F. సంస్థ గత 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా U.C.L.I. స్కూల్‌నందు 10వ తరగతిలో 90% ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత 2 సంవత్సరాలుగా 1,2,3 తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడడము గమనార్హం.

## మా స్కూలు ప్రత్యేకతలు

- ★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
- ★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.
- ★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.
- ★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.
- ★ కులమత సంబంధం లేదు ఎవరైనా మా హాస్టల్‌లో చేరవచ్చును.
- ★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.
- ★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.
- ★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.
- ★ బాలికలకు ఉచితంగా A.N.M., G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.
- ★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.
- ★ 1 నుండి 10 వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి. సీట్లు పరిమితం విచ్చేయండి.

సీట్లు పరిమితం కనుక ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనవలెను.

మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు ఉన్నత విద్యాబుద్ధుల కొరకు
ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో చేర్పించండి.

ఇట్లు

**రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి,** కరస్పాండెంట్

సెల్ : 9676340371, 9704255416